నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
మంగళవారం | నవంబర్ 05, 2024 | www.navatelangana.com

డీఈవో దుర్గాప్రసాద్ బదిలీ

- నూతన జిల్లా విద్యాశాఖ అధికారిగా అశోక్



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా విద్యా శాఖ అధికారి (డీఈవో) దుర్గాప్రసాద్ బదిలీ అయ్యారు. ఈ మేరకు ఉన్నత అధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. నూతన డీఈవో అశోక్ ఇదివరకు ఆసిఫాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిగా కొనసాగారు. నిజామాబాద్ డైట్ కళాశాలలో అధ్యాపకుడిగా సుదీర్ఘకాలం పాటు పనిచేశారు. గణిత శాస్త్రం, ఐటీ విద్యపై మంచి పట్టు ఉంది. కాగా.. దుర్గాప్రసాద్ ను మోడల్ స్కూల్స్ డిప్యూటీ డైరెక్టర్ గా నియమించారు.

రేపటి నుంచి పత్తి కొనుగోలు షురూ

- క్వింటా ధరా రూ.7521 : మార్కెట్ కమిటీ కార్యదర్శి రామ్‌నాథ్

నవతెలంగాణ-మద్నూర్

రేపటి(బుధవారం) నుంచి సీసీఐ ఆధ్వర్యంలో పత్తి పంటకు మద్దతు ధర కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్టు మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి రామ్‌నాథ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పత్తి పంటకు క్వింటాలుకు మద్దతు ధర రూ.7521 ప్రకటించినట్టు తెలిపారు. పత్తి పంట రైతులు ప్రైవేట్ పరంగా అమ్ముకొని మోసపోకుండా మద్దతు ధర కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం పంచుకోవాలని మార్కెట్ కమిటీ కార్యదర్శి రైతులను కోరారు.

గ్రంథాలయాలను ఆధునీకరిస్తాం

- జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్దిచంద్రకాంత్‌రెడ్డి
- ఇంటర్నెట్, వైఫై కనెక్షన్‌లు కల్పిస్తాం: యువజన కాంగ్రెస్

నవతెలంగాణ-కామారెడ్డి/దోమకొండ



దోమకొండలో మాట్లాడుతున్న మద్దిచంద్రకాంత్‌రెడ్డి

గ్రంథాలయాలను ఆధునీకరిస్తామని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్దిచంద్రకాంత్‌రెడ్డి అన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలోని కామారెడ్డి, బిబిపేట్, దోమకొండ, మాచారెడ్డి, భిక్కనూర్ మండల కేంద్రాల్లోని గ్రంథాలయాలను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ నూతన గ్రంథాలయ భవనాలకు ఆధునికరించడానికి ప్రభుత్వంతో త్వరలో నిధులు మంజూరు చేయిస్తామన్నారు. ప్రతి గ్రంథాలయంలో అవసరమైన మేరకు స్టడీ మెటీరియల్స్ అందించే ప్రయత్నం చేస్తామనీ, చాలామంది దాతలు ముందుకు వస్తున్నారన్నారు. వారి ద్వారా గ్రంథాలయాలకు ఎలాంటి లోటు రాకుండా చూస్తానని అన్నారు.

ఇంటర్నెట్, వైఫై కనెక్షన్‌లు ఇప్పిస్తా

ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ తన సొంత నిధులతో కామారెడ్డి నియోజకవర్గంలోని ప్రతి గ్రంథాలయానికి ఇంటర్నెట్ కలెక్షన్‌తో పాటు వైఫై ని ఏర్పాటు చేస్తానన్నారు. ప్రతి గ్రంథాలయానికి తన వంతు విరాళంగా పదివేల రూపాయల చొప్పున అందించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగ అభ్యర్థులకు, సాహితీ వేత్తలకు గ్రంథాలయాలు అన్ని విధాలుగా ఉపయోగపడేలా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ, రిటైర్డ్ ఉద్యోగులు, రచయితలు, మేధావులు గ్రంథాలయాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

దోమకొండ: నూతన కాంపిటేటివ్ బుక్స్ కోసం 50,000 వేలు రూపాయలు మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, నాయకులు శ్రీకాంత్, శంకర్ రెడ్డి, నర్సయ్య, నర్సారెడ్డి దాతలుగా సహాయం అందించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులు ఇలియాస్ ను,జిల్లా గ్రంథాలయం చైర్మన్ మద్ది చంద్ర కాంత్ రెడ్డిని నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయినా స్వామి, నాయకులు నర్సారెడ్డి, సీతారాం ప్రసాద్, రామస్వామి గౌడ్, నల్లపు శ్రీనివాస్, చాముండేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కులగణ సర్వే నుంచి అంగన్‌వాడీలను మినహాయించండి

- పని భారాన్ని తగ్గించండి
- మినీ నుండి మెయిన్ అయిన అంగన్‌వాడీ టీచర్లకు 5 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలి
- జిల్లాలో ఉన్న ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

కులగణ సర్వే నుంచి అంగన్‌వాడీ ఉద్యోగులను మినహాయించాలని పని భారాన్ని తగ్గించాలని, మినీ నుండి మెయిన్ టీచర్‌గా మారిన వారికి బకాయి వేతనాలను చెల్లించాలని అంగన్‌వాడీలు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవోకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేవగంగు, స్వర్ణ మాట్లాడారు.

'రాష్ట్రంలో అనేక పోరాటాల ఫలితంగా మినీ అంగరన్‌వాడీ టీచర్‌ను ఈఏడాది జనవరి 1 నుండి మెయిన్ టీచర్స్ గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో 4 వేల మంది టీచర్స్ బతుకులు బాగుపడే అవకాశం లభించిందని, వెట్టి చాకిరీ నుండి విముక్తి అయ్యామని, పెరిగిన వేతనం ఆర్థికంగా కుటుంబ అవసరాలకు ఎంతగానో తోడ్పడుతుందని సంతోషపడ్డారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానం వల్ల వీరికి నిరాశే మిగిలింది. మార్చి, ఏప్రిల్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్ 5 నెలల వేతనాలు పాత పద్ధతిలో సగం వేతనాలే చెల్లించారు. ఈ సమస్యను పరిష్కరించాలని అనేకసార్లు అధికారులకు, ఐసీడీఎస్ మంత్రి కి వినతి పత్రాలు ఇచ్చినా, నేటికీ ఈ సమస్య పరిష్కారం కాలేదు. ఎందుకు ఈ సమస్య పరిష్కారం కావడం లేదని అధికారులను అడిగితే ఆర్థిక శాఖ ట్రెజరీలో ఈ నాలుగు వేల మందిని మెయిన్ టీచర్స్ గా గుర్తించినట్లు అప్డేట్ కాలేదని అధికారులు చెప్తున్నారని వెంటనే అప్‌డేట్ చేయాలని డిమాండ్ చేశారు.



కలెక్టరేట్ ఎదుట నిరసనచేపట్టిన అంగన్‌వాడీ ఉద్యోగులు, సీఐటీయూ నాయకులు

వీటితోపాటు రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాలలో గత 14, 15 సంవత్సరాల నుండి ఖాళీ పోస్టులు రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయడం లేదని, దీనివల్ల ఐసిడిఎస్ సేవలన్నీ అస్తవ్యస్తంగా మారుతున్నాయని తెలిపారు. సంవత్సరాల తరబడి ఇద్దరి పని ఒక్కరే చేయడం వల్ల తీవ్రమైన పని భారంతో అంగన్వాడీ ఉద్యోగులు కునారిల్లుతున్న పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కులగణన సర్వే నుండి మినహాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నన్నేసాబ్ వాణి రాజ్యలక్ష్మి యమునా మంజుల భాగ్య జయంతి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన బంగారం అడిగినందుకు హత్య

- మర్డర్ కేసును ఛేదించిన పోలీసులు



నిందితుడిని అరెస్టు చేసి వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీనివాస్

నవతెలంగాణ-సదాశివనగర్

అప్పుగా తీసుకున్న నాలుగు తులాల బంగారం తిరిగి ఇవ్వాలని అడిగినందుకు వ్యక్తిని హత్య చేశాడో నిందితుడు. మండలంలోని లింగంపల్లి శివారులో ఈనెల 31న చోటుచేసుకున్న హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ సోమవారం పోలీస్ స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం ధర్మారం గ్రామానికి చెందిన కృష్ణ (38), లింగంపేట్ మండలం కోర్పోల్ గ్రామానికి చెందిన గంగాధర్ మిత్రులు. జక్రాన్‌పల్లిలో కూలీ పనులు చేసుకుంటున్న సమయంలో పరిచయం. కాగా నిందితుడు గంగాధర్ దుబాయ్ వెళ్లేందుకు కృష్ణ నుంచి నాలుగు తులాల బంగారం అప్పుగా తీసుకున్నాడు. నాలుగు తులాలకు బదులుగా ఆరు తులాలు ఇస్తా అని చెప్పాడు. గంగాధర్ 2019 నుండి 2023 వరకు దుబాయ్ వెళ్లివచ్చాడు. వచ్చినప్పటి నుంచి బంగారం కోసం కృష్ణ అడగడం ప్రారంభించాడు. కారణాలు చేబుతూ ఆపుతూ వచ్చాడు. కాగా కృష్ణను కూడా దుబాయ్‌కు తీసుకెళ్తానని నమ్మించాడు. అయితే గత నెల 30న పాస్‌పోర్టు తీసుకొని రమ్మనగా.. ఇద్దరు కలిసి సదాశివనగర్ మండలంలోని లింగంపల్లి శివారులో గల డంపింగ్ యార్డు వద్ద మద్యం సేవించారు. గంగాధర్ ముందస్తుగా వేసుకున్న పథకం ప్రకారం.. కృష్ణను హత్య చేశాడు. ఆయన వద్ద ఉన్న పాస్‌పోర్ట్, ఫోన్‌ను ఎత్తుకెళ్లాడు. అదే విధంగా ఫోన్ పేలో ఉన్న 40 వేల రూపాయలు కాజేశాడు. కేసును ఛేదించిన సీఐ సంతోష్ కుమార్, ఎస్సై రంజిత్ కుమార్‌కు ఎస్పీ రివార్డు ప్రకటించినట్టు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంతో నిందితున్ని పట్టుకున్న పోలీసు సిబ్బంది రవి, శ్రీనివాస్, యాదగిరి, సాయిబాబా, వెంకట్ రాములుకు ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివాసులు నగదు బహుమతి అందించారు.

రైతులకు సౌకర్యాలు కల్పించాలి

- ప్యాడి క్లీనర్స్, తదితర ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ - కామారెడ్డి

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, రైతులకు అందుబాటులో ప్యాడి క్లీనర్స్, తదితర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో పౌరసర ఫరాలు, వ్యవసాయం, మార్కెటింగ్, గ్రామీణాభి వృద్ధి, తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, జిల్లాలో 423 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని కేంద్రాల్లో రైతుల కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ప్రతీ కేంద్రంలో ప్యాడి క్లీనర్స్, టార్పాలిన్స్, తూకం మిషన్లు, తదితర సౌకర్యాలు కల్పించాలని అన్నారు. సన్నవడ్లు, దొడ్డు వడ్లు విడివిడిగా కొనుగోళ్లు చేయాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం ను లారీల్లో టాగింగ్ చేసిన రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. సి.ఎం.ఆర్. చేయని రైస్ మిల్లర్ల పై చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో ఉన్న హార్వెస్టర్స్ తో పంటలు కోత చేసే సమయంలో డ్రైవర్స్ కు పలు జాగ్రత్తలు తెలియజేయాలని సూచించారు. జిల్లాలో పత్తి కొనుగోళ్లు ప్రారంభించాలని జిల్లా మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి నరసింహ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా వ్యవసాయ అధికారి ఆర్. తిరుమల ప్రసాద్, జిల్లా సహకార అధికారి రాం మోహన్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రంలో ధాన్యం సంచులు పరిశీలిస్తున్న కలెక్టర్

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం మండలంలోని గర్గుల్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వరి ధాన్యంలో చెత్త లేకుండా జల్లెడ (ప్యాడి క్లీనర్) పెట్టాలని తెలిపారు. కొనుగోలు చేసే ముందు ధాన్యం తేమశాతం కొలవాలన్నారు. ధాన్యం తూకంలో ఎలాంటి వ్యత్యాసం రాకుండా ప్రతీ బస్తా 40.600 కిలోలు తూకం వేయాలని తెలపారు. తూకం వేసిన బస్తాలను లారీల్లో నింపి రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, ఇన్‌చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి నరసింహ రావు, జిల్లా సహకార అధికారి రాం మోహన్, తహసీల్దార్ జనార్ధన్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్స్ క్లియర్ చేయండి

ఉప ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-లింగంపేట్

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను హైదరాబాదులో సోమవారం ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు కలిశారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి పెండింగ్ బిల్స్‌ను త్వరగా విడుదల చేయాలని ఆయనను కోరుతూ వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయాలని కోరారు. లింగంపేట్ మండలంలోని మోతే గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి అవసరమైన భూమిని సిద్ధం చేశామని తెలిపారు. ఆస్పత్రిలో పెండింగ్ బిల్లులతో పాటు ఇంటిగ్రేటెడ్ పాఠశాలల మంజూరు చేయాలని కోరారు. ఉపముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్టు ఎమ్మెల్యే తెలిపారు.

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు

- పెండింగ్ బిల్లుల కోసం చలో హైదరాబాద్‌కు పిలుపు

నవతెలంగాణ-లింగంపేట్/రామారెడ్డి



పెండింగ్ బిల్లుల విడుదల కోసం మాజీ సర్పంచ్‌ల చలో హైదరాబాద్ పిలుపు నేపథ్యంలో పలువురు మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. శాంతియుతంగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి తమ గోడును వెల్లబోసుకుందామనుకుంటే తమను అక్రమంగా ముందస్తు అరెస్టు చేయడం సరికాదని పలువురు మండిపడ్డారు.

లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులను ఆదివారం అర్ధరాత్రి అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ఖర్చు చేసిన డబ్బు ఇవ్వాలని కోరితే అరెస్టులు చేస్తారా అని ప్రశ్నించారు. అప్పులు తెచ్చి, ఆస్తులు అమ్మి, భార్యాపిల్లల బంగారం తాకట్టు పెట్టి పనులు చేపట్టారని తెలిపారు. ప్రజాపాలన అంటే గ్రామానికి సేవ చేసిన వారిని అరెస్టు చేయడమా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత గ్రామపంచాయతీలు అధ్వాన్నంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పంచాయతీలకు ఒక్క పైసా కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముందస్తు అరెస్ట్ అయినవారిలో ఐలాపూర్ మాజీ సర్పంచ్ ధనలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, బానాపూర్ మాజీ సర్పంచ్ బండి కవిత నర్సింలు, మండల కేంద్రం మాజీ సర్పంచ్ బొల్లు లావణ్య ఉన్నారు.

రామారెడ్డి : మండలంలోని పలువురు మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందుస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఉప్పల్వాయి మాజీ సర్పంచ్ కొత్తొల్ల గంగారం, రామారెడ్డి మాజీ సర్పంచ్ దండబోయిన సంజీవ్, గిద్ద మాజీ సర్పంచ్ రామ్‌రెడ్డినని ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ క తరలించారు.

ఏపీ సీఎం, డిప్యూటీ సీఎంపై పోస్టు

- మెండోరా వాసిని అరెస్టు చేసి విడుదల చేసిన విజయవాడ సైబర్‌క్రైమ్ పోలీసులు

నవతెలంగాణ-మెండోరా

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , హోం మంత్రి అనితపై ట్విట్టర్‌లో ఒక పోస్టును షేర్ చేసి మెండోరా మండల కేంద్రానికి చెందిన బద్దం అశోక్‌రెడ్డిని ఆదివారం విజయవాడ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. తదనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

ఎస్సారెస్పీగా నామకరణం చేసి 46 ఏండ్లు

ఉత్తరతెలంగాణ వరదప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు

నవతెలంగాణ-మెండోరా



శ్రీరాంసాగర్ ప్రాజెక్టు

ఉత్తర తెలంగాణ జిల్లాలను సస్యశ్యామలం చేస్తున్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు నామకరణం చేసి నేటికీ 46 ఏళ్లు పూర్తి అయ్యాయి. ప్రాజెక్టు నిర్మాణానికి ముందు నుంచి ఈ ప్రాంతాన్ని పోచంపాడ్‌గా పిలిచేవారు. 1963 జూలై 26న అప్పటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ భారీ ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేయగా ప్రాజెక్టు నిర్మాణ చివరి దశలో 1978 వ సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం మర్రి చెన్నారెడ్డి ప్రాజెక్టు సందర్శనకు వచ్చారు. 18 లక్షల ఎకరాల సాగునీటిని, తాగు నీటిని అందించే ఈ ప్రాజెక్టు గొప్పతనాన్ని చాటి ఈ ప్రాజెక్టును పోచంపాడఘ్ అని పిలవడం సరికాదని, ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు సాగునీటితో పాటు తాగునీరు సరఫరా చేస్తున్నందున దానికి తాహతుకు తగ్గట్టుగా పేరు ఉండాలని ఆలోచన చేశారు. గ్రామంలో గోదావరి నది తీరాన రాముడు నడయాడినట్లు గాథల్లో ఉండడం, పవిత్ర గోదావరి నది తీరాన శ్రీ కోదండ రామలింగేశ్వర ఆలయం ఉన్నందున వాటికి అనుగుణంగా తీసుకుని 'శ్రీరాంసాగర్ ప్రాజెక్టు'గా నామకరణం చేశారు. ఆనాటి నుంచి పోచంపాడు ప్రాజెక్టు శ్రీరాంసాగర్ ప్రాజెక్టుగా పిలవబడుతుంది.

కాలువలకు సైతం పేర్లు

రైతుల పంట పొలాలకు రెండు కాల్వలు నిండుగా సాగునీటిని అందిస్తున్నాయి. దీంతో బాల్కొండ మండలంలో ప్రవహించే కాలువలకు హై లెవెల్ కాలువలుగా పిలుస్తుండేవారు. ఈ జిల్లాలో పంటలు రైతుల ఇంట సిరుల పంటను కురిపిస్తుండడంతో హై లెవెల్ కాలువకు లక్ష్మీ కాలువగా నామకరణం చేశారు. నిజామాబాద్ జిల్లా నుంచి కరీంనగర్, వరంగల్ జిల్లాల మీదుగా ప్రవహించే కాల్వను దక్షిణ కాలువగా పిలిచేవారు. కాకతీయులు పరిపాలించిన ఓరుగల్లు (వరంగల్) జిల్లా మీదుగా ప్రవహించడంతో ఈ కాలువను కాకతీయ కాలువగా పిలిచారు. అదిలాబాద్ జిల్లాలో పంటలకు సాగునీరు అందించే కాలువను ఉత్తర కాలువగా పిలిచేవారు. ఈ జిల్లాలో ప్రసిద్ధ బాసర జ్ఞాన సరస్వతి పుణ్యక్షేత్రం ఉండడంతో సరస్వతి కాలువగా నామకరణం చేశారు.

అదేవిధంగా శ్రీరామ్ సార్ ప్రాజెక్టుకు ప్రాంతాల నుంచి భారీగా వరదలు వచ్చి చేరుతుండడంతో మిగులు జలాలను గోదావరిలోకి విడుదల చేసి, వృధాగా పోవడంతో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కోట్ల విజయ భాస్కర్ రెడ్డి శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ముప్కాల్ జీరో పాయింట్ వద్ద 1963 జూన్ 6వ తేదీన కాలువకు శంకుస్థాపన చేసి ఇందిరమ్మ వరద కాలువగా నామకరణం చేశారు. కాలువ పనులు పూర్తయిన నాటి నుండి ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన వరదలను వరద కాలువ ద్వారా పంట పొలాలకు అదేవిధంగా కరీంనగర్ జిల్లాలోని మిడ్ మానేరు ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు.

జూన్ 1 తేదీ నుంచి వరదలు ప్రారంభమై క్రమంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు లోకి చేరడంతో ఈ ఆర్థిక సంవత్సరం లో 278 టీఎంసీల వరద నీరు వచ్చి చేరింది. దీంతో ప్రాజెక్టు నిండుకుండలా నిండుకోవడంతో మిగులు జలాలను గోదావరి నది మరియు కాలువల ద్వారా విడుదల దిగువకు వరద నీటిని వదిలారు. ప్రస్తుతం ప్రాజెక్టు లోకి 5004 క్యూసెక్కుల వరద నీరు కొనసాగుతుండగా కాకతీయ 3600 క్యూసెక్కులు, సరస్వతి 500, లక్ష్మి 100 క్యూసెక్కుల సాగునీటిని వదులుతుండగా మిషన్ భగీరథ మంచినీటి పథకం ద్వారా 231 క్యూసెక్కుల త్రాగు నీటిని సరఫరా చేస్తుండగా ప్రాజెక్టు నుండి 573 క్యూసెక్కుల నీరు వృథాగా ఆవిరి కావడంతో 5004 క్యూసెక్కుల నీరు బయటికి విడుదల వుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు పేర్కొన్నారు.



షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్న రూరల్ ఎమ్మెల్యే

పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

నవతెలంగాణ-ధర్పల్లి

పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని, ఇందిరమ్మ పాలన అంటేనే పేదలకు ఆదుకునే పార్టీ అని రూరల్ ఎమ్మెల్యే డా. రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. సోమవారం అధికారులు డిచ్‌పల్లి మండల కేంద్రంలో ఎస్ఎల్‌జి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ధర్పల్లి , సిరికొండ మండలాల లబ్ధిదారులకు షాదిముబారక్ , సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేపట్టారు. 114 మందికి సీఎం ఆర్ఎఫ్ చెక్కులను అలాగే 7 షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. రాష్ట్రంలోని అన్నివర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ అన్ని వర్గాల అభివృద్ధిని చేసేందుకు అన్ని విధాలా ప్రయత్నాలు చేసస్తోందని అన్నారు. అందుకే నేడు రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు కల్పించిందని తెలిపారు. రేపటినుండి జరగనున్న ఇంటింటి సర్వేకు అధికారులు తమ ఇండ్లలోకి వస్తే ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ఫేమ్ హౌస్‌కు పరిమితమైయ్యాడని విమర్శించారు. ఎన్ని కష్టాలు ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ పతకాలను అందించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాలరాజ్, నాయకులు ఎంఎస్‌యుఐ రూరల్ నియోజక వర్గ వర్కింగ్ అధ్యక్షుడు రమణ రెడ్డి, చెలిమెల శ్రీనివాస్, మంగిత్యానాయక్, అనిల్ ఠాకూర్ , తిక్క దినకర్, మధు , సాయి , మండల పార్టీ నాయకులు , కార్యకర్తలు , లబ్ధిదారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
మంగళవారం | నవంబర్ 05, 2024 | www.navatelangana.com

విద్యార్థినులకు కరాటే శిక్షణ ప్రారంభం



కరాటే శిక్షణ ప్రారంభించిన ఎంఈఓ ఆనంద్‌రావ్

నవతెలంగాణ-ఏర్గట్ల

రాణి లక్ష్మీ బాయి ఆత్మ పరిశిక్ష పథకంలో భాగంగా, విద్యార్థినుల ఆత్మరక్షణకు ప్రవేశపెట్టబడిన కరాటే శిక్షణ కోసం ఏర్గట్ల కేజీబీవీ పాఠశాల, తడపాకల్, తాళ్ళ రాంపూర్, గుమ్మిర్యాల్, తొర్తి ప్రభుత్వ పాఠశాలలు ఎంపికైనట్టు ఎంఈఓ ఆనంద్‌రావ్ తెలిపారు. సోమవారం నుంచి కరాటే శిక్షణ ప్రారంభించామని, మూడు నెలల పాటు శిక్షణ కొనసాగుతుందని అన్నారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అబ్దుల్ జావీద్, పీఈటి ఆనంద్, కరాటే మాస్టర్ అవినాష్, పాల్గొన్నారు.

యల్‌యచ్‌పియెస్ జిల్లా యువజన సెక్రెటరీగా భూక్య రవినాయక్



నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండలంలోని రహత్‌నగర్ గ్రామానికి చెందిన బుక్యా రవినాయక్ లాంబడి హక్కుల పోరాట సమితి జిల్లా యువజన సెక్రెటరీగా ఏకగ్రీవంగా నియామించారు. ఈ నియామక ప్రక్రియ జిల్లా యువజన అధ్యక్షులు మహిపాల్ నాయక్, జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్ సమక్షంలో జరిగిందని తెలిపారు. రవినాయక్ మాట్లాడుతూ.. కష్టపడి పని చేసి జిల్లా నాయకత్వంలో మరిన్ని కార్యక్రమలలో అహర్నిశలు పని చేస్తానన్నారు. నియామకానికి సహకరించిన యువజన నాయకులకు, బంధుమిత్రులకు కతజ్ఞత తెలిపారు.

కరెన్సీపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలి

- అంబేద్కర్ ఫోటో సాధన సమితి డా. జేరిపోతుల పరశురామ్
- డిసెంబర్ 3న చలో ఢిల్లీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

కరెన్సీపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలని అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ అన్నారు. సోమవారం నిజామాబాద్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1921లో ఇంపీరియల్ బ్యాంకు కుప్పకూలినప్పుడు 1923లో బి.ఆర్ అంబేద్కర్ సగటు మనిషి వ్యక్తి కోణంలో నుంచి ఆర్థిక కోణాన్ని దృష్టిలో ఉంచుకొని రూపాయి దాని సమస్య పరిష్కార మార్గం అనే పుస్తకాన్ని రాసి హిల్టాన్ యాంగ్ కమిషన్, రాయల్ కమిషన్, సైమన్ కమిషన్‌కు ఇవ్వడం వల్ల ఇది వాస్తవం అని గ్రహించి 1935 ఏప్రిల్ 1న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు జరిగిందంటే అది కేవలం అంబేద్కర్ కృషి వల్లనే జరగిందని అన్నారు. అందుకే కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫొటోను ముద్రించాలని ఢిల్లీలో డిసెంబర్ 3, 4, 5తేదీలలో ఢిల్లీ జంతర్ మంతర్‌లో మహాధర్నా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అట్టి ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి సలహాదారులు ముంబై నేత మూలనివాసి మాలజీ, చక్రాల నాగమణి పద్మశాలి, పి.స్వప్న, కాపు శంకరవ్వ, ఎ.వై.ఎస్ జిల్లా అధ్యక్షులు డి.ఎల్ మాలజీ, మహానాడు జిల్లా అధ్యక్షులు సక్కి విజయకుమార్, ఎవైఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సౌడ జయరాజు, జిన్నా జనార్ధన్, పాల్గొన్నారు.

దళారులకు అమ్మి మోసపోవద్దు

- సొసైటీ చైర్మన్ నాగులపల్లి సూరజ్‌రెడ్డి



కొనుగోలుకేంద్రం ప్రారంభిస్తున్న సొసైటీ చైర్మన్

నవతెలంగాణ-బాల్కొండ

దళారులకు అమ్మి మోసపోవద్దని సొసైటీ చైర్మన్ నాగులపల్లి సూరజ్‌రెడ్డి రైతులకు సూచించారు. సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని వన్నెల్(బి) గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి అమ్ముకోవాలని తెలిపారు. రైతులందరూ 17 శాతం తేమతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకరావాలని, ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాపాస్ బుక్, బ్యాంకు అకౌంట్ తీసుకవచ్చి సెంటర్ నిర్వాహకులకు అందజేయాలని కోరారు. వ్యవసాయ మండల అధికారిని లావణ్య, సొసైటీ డైరెక్టర్ పి.ముత్తెమ్మ, సొసైటీ సీఈఓ మొహిద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

10 యూనిట్ల బ్లడ్ డొనేషన్



రక్తదానం చేస్తున్న లయన్స్ సహారా సభ్యుడు

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా కేంద్రంలో లయన్ సహారా ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ నందు 10 యూనిట్ల రక్తాన్ని క్లబ్ సభ్యుడు లయన్ నటరాజ్ శేఖర్ జన్మదిన పురస్కరించుకొని ఆయనతోపాటు స్నేహితుల కలిసి సోమవారం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి లయన్ ఉదయ సూర్య భగవాన్ మాట్లాడుతూ.. లయన్ సహారా క్లబ్ సేవా కార్యక్రమాల్లో భాగంగా రక్తదాన కార్యక్రమాలు చేస్తుందన్నారు. సేవా కార్యక్రమాలు చేయడంలో అగ్ర భాగాన ఉంటుందని దీనికి సభ్యులందరూ సహకరిస్తున్నారని కోరారు. 4నెలల కాలంలో 82 సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని వివరించారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఇతరుల ప్రాణాలను కాపాడిన వారవుతారని కోరారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు నరసింహ రావు, కోశాధికారి ఎస్కే అహ్మద్, లక్ష్మీనారాయణ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భాగీరథ పైపు లీకేజీ కాదు..

- మిషన్ భగీరథ ఏఈఈ, రోహిత్

నవతెలంగాణ-ఎడపల్లి



లీకేజీ పైపును పరిశీలిస్తున్న ఏఈఈ

ఎడపల్లి నుంచి మంగళ్పాడ్, కుర్నాపల్లి, వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన మిషన్ భాగీరథ పైపు లికేజీ మిషన్ భాగీరథది కాదని మిషన్ భాగీరథ ఏఈఈ రోహిత్ తెలిపారు. సోమవారం నవతెలంగాణ దిన పత్రికలో మిషన్ భాగీరథ పైపు లైకేజి వార్తకు స్పందన వచ్చింది. అధికారులు లీకేజ్ అవుతున్న గుంతను పరిశీలించి ఈ లీకేజీ మిషన్ భగీరథ పైప్ కాదని ఖండించారు. జీపీకి సంబంధించిన పైప్ లీకేజీ ఉన్నట్టు గుర్తించారు. గ్రామ పంచాయతీ సంబంధించిన సిబ్బంది లీకేజ్ అవుతున్న పైప్ లైన్‌కు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపడితే లీకేజీ కాకుండా ఉంటుందని గ్రామస్తులు పేర్కొన్నారు.

యూనివర్సిటీ సమస్యలు పరిష్కరించాలి

- వైస్ ఛాన్సలర్‌కు పిడిఎస్‌యూ వినతి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ మెయిన్, సౌత్, సారంగాపూర్ బీఈడి క్యాంపస్ సమస్యలు పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పీడీఎస్‌యూ) డిమాండ్ చేసింది. సోమవారం తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యాదగిరిరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.నరేందర్, డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం పేరుతో ఏర్పడిన తెలంగాణ యూనివర్సిటీకి అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని తెలిపారు. యూనివర్సిటీలో అకాడమిక్ వాతావరణం పూర్తిగా చెడిపోయిందన్నారు. ముఠాలు, గ్రూపులుగా విభజించబడి కొద్దిమంది తమ స్వప్రయోజనాల కోసం యూనివర్సిటీ, విద్యార్థుల ప్రయోజనాలను గాలికి వదిలేశారని తెలిపారు. తెలంగాణ యూనివర్సిటీ అంటే వివాదాలకు కేంద్ర బిందువుగా అపఖ్యాతి తెచ్చుకున్నదన్నారు. తెలంగాణ యూనివర్సిటీని



వైస్ ఛాన్సలర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

ప్రక్షాళన చేయాలని వైస్ ఛాన్సలర్‌ను కోరారు. పైరవీ కారులకు చెక్ పెట్టాలని, అక్రమ నియామకాలపై చర్యలు తీసుకోవాలని, ఆర్థిక లావాదేవీలపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. యూనివర్సిటీకి చెంది న 576 ఎకరాల భూమిని కాపాడాలని, చుట్టూ ప్రహరీ గోడ నిర్మిం చాలని తెలిపారు. విద్యార్థులు ఎదు ర్కొంటున్న సమస్యలపై ఎప్ప టికప్పుడు స్పందించి, పరిష్కరిం చాలన్నారు. బాలికల సంఖ్యకు అనుగుణంగా మరో వసతి గృహాన్ని నిర్మించాలని, ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను యు.జి.సి నిబంధనల ప్రకారం భర్తీచేయాలన్నారు. ప్రస్తుతం విద్యార్థుల నుంచి తీసుకుంటున్న అడ్మిషన్, ఎగ్జామ్ ఫీజులను తగ్గించాలనీ, యూనివర్సిటీ అన్ని క్యాంపస్‌లల్లో బయోమెట్రిక్ విధానాన్ని పక్కాగా అమలుచేయాలన్నారు. మెయిన్ క్యాంపస్, సౌత్ క్యాంపస్‌లో క్రీడా సంబంధించిన మైదానాలను పటిష్టం చేసి, క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. యూనివర్సిటీలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా మార్చాలని కోరారు. సౌత్ క్యాంపస్‌లో అన్ని వసతులతో కూడిన లైబ్రరీ ఏర్పాటు చేయాలని, యూనివర్సిటీ మెయిన్ క్యాంపస్‌లో సెంట్రల్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. సంప్రదాయ కోర్సులను కొనసాగిస్తూనే, పరిస్థితులకనుగుణంగా అగ్రికల్చర్, ఇతర టెక్నికల్ కోర్సులను ప్రవేశపెట్టాలన్నారు. పరిశోధనలకు పెద్దపీట వేయాలి. పీజీ, పీహెచ్డీ విద్యార్థులకు యూనివర్సిటీ నుంచి ఫెలోషిప్ సౌకర్యం కల్పించాలన్నారు. యూనివర్సిటీలో అడ్వాన్స్ పరిశోధన రంగంపై దష్టి కేంద్రీకరించి, యూనివర్సిటీలో అకాడమిక్ వాతావరణాన్ని పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు. జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.అనిల్ కుమార్, అషఉర్, కోశాధికారి నిఖిల్, జిల్లా నాయకులు రాజేష్, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు గౌరవ అధ్యక్షులు రమేష్ బాబు
- మున్సిపల్ కమిషనర్‌కు వినతి

నవతెలంగాణ-కంఠేశ్వర్

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు గౌరవ అధ్యక్షులు రమేష్ బాబు అన్నారు. సోమవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత మున్సిపల్ కమిషనర్‌కు పలు సమస్యలపై



మున్సిపల్ కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

అనేకమార్లు విన్నవించిన సమస్యలు పరిష్కారం ఏమాత్రం కాలేదని తెలిపారు. ప్రస్తుతం సమస్యలపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టి పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. చనిపోయిన కార్మికులకు దహన సంస్కారాలకు రూ.20వేలు చెల్లించాలని, మున్సిపల్ కార్మికులను ఇతర పనులకు ఇవ్వకుండా మున్సిపల్ పనులకు మాత్రమే ఉపయోగించుకోవాలన్నారు. కార్మికులకు చెప్పులు, సబ్బులు, నూనెలు, బట్టలు, పనిముట్లు, సకాలంలో ఇవ్వాలన్నారు. శానిటేషన్ విభాగంలో పనిచేసే డ్రైవర్ లందరికీ గత ప్రభుత్వం పెంచిన వెయ్యి రూపాయలను బకాయిలతో చెల్లించాలన్నారు. అర్హులైన వారికి జవాన్లుగా ఆఫీస్ సిబ్బందికి అవకాశం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకురాలు నూర్జహాన్, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు నాయకులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

- విద్యాశాఖ మంత్రిని కేటాయించాలి
- బివిఎం తెలంగాణ యూనివర్సిటీ ఇంచార్జ్ ఆర్బస్ ఖాన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

స్కాలర్షిప్ ఫీ రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని, ఇంతవరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించ లేదనిబివిఎం తెలంగాణ యూనివర్సిటీ ఇంచార్జ్ ఆర్బస్ ఖాన్ అన్నారు. సోమవారం తెలంగాణ యూనివర్సిటీలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా నిద్రలేవాలన్నారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల విద్యార్థులకు న్యాయం చేసి విద్యా వ్యవస్థను పటిష్ఠం చెయ్యాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తుతారని, భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బివిఎం నాయకులు పాల్గొన్నారు.

ఆర్మూర్: రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్లను తక్షణమే విడుదల చేయాలని విద్య రంగ సమస్యలపై భవిష్యత్తు కార్యాచరణ కొరకు నూతన కమిటీ ఎన్నిక చేసినట్టు అఖిలభారత ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయికుమార్, బోడ అనిల్‌లు తెలిపారు. సోమవారం పట్టణంలోని సివిఆర్ కళాశాలలో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో ఎన్నుకున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యారంగా సమస్యల పరిష్కారానికి విద్యార్థి సంఘం నిరంతరం అలుపెరగని పోరాటాలు చేస్తుందన్నారు. భవిష్యత్తు కార్యాచరణ దృష్టిలో ఉంచుకొని నూతన కమిటీ వేసుకోవడం, డివిజన్ కమిటీ మొత్తం 13 మందితో ఎన్నుకున్నామని వెల్లడించారు. డివిజన్ కార్యదర్శిగా గోపాల్ సింగ్ ఠాగూర్, డివిజన్ అధ్యక్షులుగా విశ్లవత్ దినేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ప్రకటించారు. గత మూడు సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్నటువంటి స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న రోజుల్లో విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు గణేష్, శివ, సిద్దు, నిఖిల్, సంధ్య, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు మారుతున్నా ప్రభుత్వ పాఠశాలల దుస్థితి మారడంలేదు

- ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- అంధకారంలో విద్యార్థుల చదువులు

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

ప్రభుత్వాలు మారుతున్నా ప్రభుత్వ పాఠశాలల దుస్థితి మారడంలేదని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. కోటగల్లి ప్రభుత్వ బాలికల హై స్కూల్‌ను సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కోటగల్లీ గర్ల్స్ హై స్కూల్ అంటే ఒకప్పుడు మంచి పేరుందని కానీ ఇప్పుడు పాఠశాలలో కనీస మౌలిక సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం అవుతుందని అన్నారు. విద్యార్థుల తరగతి గదులలో కనీసం లైట్స్ కూడా లేవని, చీకట్లో విద్యను అభ్యసించాల్సిన పరిస్థితి ఉందన్నారు, తరగతి గోడలు నెర్రెలు బాసి అవి ఎప్పుడు కూలిపోతాయో అనే భయంలో విద్యార్థులు ఉన్నారని అన్నారు, దాదాపు ఏడువందల సంఖ్య ఉన్న పాఠశాలలో కేవలం ఆరు టాయిలెట్స్ ఉండటం దారుణం అన్నారు. తరగతి గదులకు కిటికీలు సరిగా లేవని, కోతుల బెడద ఉన్నట్లు విద్యార్థులు తెలిపారన్నారు. గతంలో స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ఒక విద్యార్థిని చనిపోయిందని, ప్రస్తుతం కూడా కరెంటు వైర్లు వేలాడటం పై అధికారులపై మండిపడ్డారు వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. టీచర్స్ ఇష్టరాజ్యాంగ సెలవులు తీసుకోవడం, తరగతి గదుల్లో లేకపోవడం పిల్లల హాజరు పట్టికలో రెండు రోజుల నుండి హాజరు వేయకపోవడం పై మండిపడ్డారు. సోమవారం విద్యార్థులకు గుడ్డు, సాంబర్ పెట్టాల్సింది పెట్టకుండా అడిగితె మెస్ బిల్లులు రావడం లేదనడంపై ఎమ్మెల్యే సీరియస్ అయ్యారు. జిల్లా విద్యాధికారి ఏసీ రూమ్‌కి పరిమితం కాకుండా జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు సందర్శించి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. కాంట్రాక్టర్ల పైన, అధికార పార్టీ నాయకుల పైన ఉన్న ప్రేమ పేద విద్యార్థుల పట్ల లేదా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం మిడ్డే మిల్స్ కింద ఒకటో తరగతి నుండి ఎనిమిదో తరగతి వరకు బిల్స్ చెల్లిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది, పదోతరగతి విద్యార్థులకు కూడా బిల్స్ చెల్లించలేక బకాయిలతో కాంట్రాక్టర్లు నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించలేక పోతున్నారని వాపోయారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న మిడ్డే మిల్స్ బిల్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసారు. కార్యక్రమంలో ఎంఇఓ సాయ రెడ్డి ఉపాధ్యాయులు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, బీజేపీ నాయకులు మఠం పవన్, మరవర్ కృష్ణ, బాబీసింగ్, పల్నాటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



భోజనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

- ప్రజావాణిలో సీపీఐ(ఎం)వినతి



వినతి అందజేస్తున్న సిపిఐ(ఎం) నగర కమిటీ నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా కేంద్రంలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) నగర కమిటీ నాయకుల ఆధ్వర్యంలో కలెక్టర్‌కు సోమవారం ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కమిటీ కార్యదర్శి సుజాత మాట్లాడుతూ.. నగరంలో మాస్ ఏరియాలలో దోమల బెడద పెరిగిపోయింది. దానివల్ల ప్రజలు అనారోగ్యాల పాలవుతూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కుక్కల బెడద పెరిగి చిన్న పిల్లలు స్కూల్, షాప్‌కు వెళ్లాలన్న ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని వార్డులలో ఇప్పటికీ మంచినీటి సమస్య నెలకొందన్నారు. నాగారంకి సంబంధించిన అస్సి క్వార్టర్స్ ఆర్‌జికె 300 క్వార్టర్స్‌లో డంపింగ్ యార్డ్ సమస్యలు ఉన్నాయని తెలిపారు. ఈ ఏరియాలలో ఇప్పటికీ స్మశాన వాటిక నిర్మాణాలు లేవని, ఎవరైనా మృతి చెందినప్పుడు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కలెక్టర్ ప్రత్యేకమైన దష్టి పెట్టాలని సిపిఎం పార్టీ నగర కమిటీ డిమాండ్ చేసింది. లేదంటే రానున్న కాలంలో ప్రజా పోరాటాలు ఉదతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర కమిటీ సభ్యురాలు అనిత, స్థానికులు మాధవి, వనజ, రజియా పాల్గొన్నారు.

వసతి గృహం, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి

- ఎన్ఎస్‌యుఐ యూనివర్సిటీ అధ్యక్షుడు బానోత్ సాగర్ నాయక్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నూతన బాలికల వసతి గృహం, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుతో పాటు ఇతర సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేయాలని ఎన్ఎస్‌యుఐ యూనివర్సిటీ అధ్యక్షుడు బానోత్ సాగర్ నాయక్ అన్నారు. సోమవారం తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యాదగిరిరావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యూనివర్సిటీలో నెలకొన్న పలు సమస్యలను వీసికి వివరించారు. ప్రస్తుతం ప్రధాన సమస్యలు నూతన బాలికల వసతి గృహం, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుతో పాటు తదితర సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని కోరారు. వైస్ ఛాన్సలర్ సానుకూలంగా స్పందించారని సాగర్ నాయక్ పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఉపాధ్యక్షులు భూక్యా హరీష్, మహేష్ ప్రధాన కార్యదర్శులు జనార్ధన్, నవీన్, శ్రీకాంత్, శివప్రసాద్, లక్ష్మణ్, యుగేందర్, శివ, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీల్లో ఏర్గట్ల విద్యార్థులు

నవతెలంగాణ-ఏర్గట్ల

ఏర్గట్ల ప్రభుత్వ పాఠశాలకు చెందిన 17 మంది విద్యార్థులు జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీల్లో పాల్గొని రామాయణం ఇతివృత్తంగా చక్కని బొమ్మలు గీసినందుకు గాను ప్రశంసలు అందుకున్నట్టు తెలుగు పండితులు ప్రవీణ్‌శర్మ సోమవారం తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన కాసుల చిత్రకళ అకాడమీ వ్యవస్థాపకురాలు పద్మావతి ఆధ్వర్యంలో గత జులై, ఆగస్టు నెలలో ఈ పోటీలు జరిగాయని అన్నారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసలతో పాటు జాతీయస్థాయిలో గుర్తింపు దక్కిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తెలుగు పండితులు ప్రవీణ్ శర్మ, గంగాధర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణాచారి, ఉపాధ్యాయులు అభినందించారు.

మందర్న ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత

- ఉపాధ్యాయులను కేటాయించాలని ఎంఈఓకు వినతి

నవతెలంగాణ-బోధన్



వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

సాలూర మండలం లోని మంధర్న గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యా యుల కొరత వలన విద్యార్థులు చదువును నష్టపో తున్నారు. సోమవారం గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు మండల ఎంఈఓ రాజి మంజూషకు వినతిపత్రం అందజేశారు. ఈ పాఠశాలలో 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు 110 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో నలుగురు టీచర్లు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. సరిపడా ఉపాధ్యాయులు లేక విద్యార్థులు చదువును నష్టపోవలసి వస్తుంది. ఈ పాఠశాలకు మరో ముగ్గురు ఉపాధ్యాయులను కేటాయించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్ సుస్మిత, సుధాకర్ పటేల్, శివ్ పటేల్, రమేష్, మాజీ చైర్మన్ జ్ఞానేశ్వర్, చాందు, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు గడువును పొడిగించండి

- తెలంగాణ మేధావుల సంఘం చైర్మన్ డాక్టర్.బి.కేశవులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ నమోదు గడువును పొడిగించాలని రాష్ట్ర చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌కు తెలంగాణ మేధావుల సంఘం చైర్మన్ డాక్టర్ బి.కేశవులు సోమవారం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజక వర్గ ఓటర్ల నమోదుకు అనుకున్నంత స్పందన లభించడం లేదని తెలిపారు. పట్టభద్రులు చాలామంది ఓటు నమోదు చేసుకునేందుకు ఆసక్తి చూపడం లేదన్నారు. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో (మొత్తం కొత్త జిల్లాలు 15, మొత్తం 271 మండలాలు) దాదాపుగా 10లక్షల మంది గ్రాడ్యుయేట్ అర్హులు ఉండగా ఇప్పటివరకు 2 లక్షల మంది కూడ ఎన్‌రోల్ చేసుకోలేకపోయారని తెలిపారు. ప్రత్యేక క్యాంపులను, బందాలను ఏర్పాటు చేసి కనీసం 50 శాతం ఎన్‌రోల్ చేరాలంటే ఇంకో 2 వారాల గడువు పెంచాలని తెలంగాణ చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
మంగళవారం | నవంబర్ 05, 2024 | www.navatelangana.com

ప్రారంభమైన వరి కొనుగోలు కేంద్రాలు



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పలువురు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలంలోని వడ్లం గ్రామంలో సోమవారం వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి చాలా రోజులు అవుతున్నప్పటికీ కొనుగోలు మాత్రం ప్రారంభించలేదని తెలిపారు. రైతుల బాధలను అర్థం చేసుకున్న ప్రభుత్వం ఎట్టకేలకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాయి. యుద్ధ ప్రాతికంగా ధాన్యాన్ని సేకరించి ఎలాంటి కొర్రీలు లేకుండా తరలించాలని రైతులు కోరుకుంటున్నారు.

మద్దికుంట ఆలయంలో మార్క్‌ఫెడ్ చైర్మన్ పూజలు



నవతెలంగాణ-రామారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వ ఆప్కాబ్ మార్క్‌ఫైడ్ చైర్మన్ మార గంగారెడ్డి సోమవారం మండలంలోని మద్దికుంటలో వెలసిన శ్రీ స్వయంభు బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయనకు శాలువాతో సన్మానించి, స్వామి వారి జ్ఞాపకతో పాటు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోజరి లచ్చిరెడ్డి, ఆలయ ప్రధాన పూజారి ప్రభాకర్ స్వామి, గణేష్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో గల్ఫ్‌లో ముప్కాల్ వాసి మృతి

- చివరిచూపునకు కుటుంబీకుల ఎదురుచూపులు



మృతి చెందిన లింబాద్రి

నవతెలంగాణ-ముప్కాల్

నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన తాడూరి లింబాద్రి (58) గత గురువారం రోజున రాత్రి గుండెపోటుతో మరణించాడు. మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుడు గత కొన్ని సంవత్సరాలుగా దోహా కతర్‌లో ఉపాధి నిమిత్తం జీవనం సాగిస్తున్నారు. మృతదేహాన్ని స్వదేశానికి రప్పించేలా ప్రభుత్వం చొరవ చూపాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. అక్కడ ప్రయత్నాలు చేస్తున్నారు. అదేవిధంగా మృతి చెందిన లింబాద్రి స్నేహితులు మైదం మధు, చింతకింది నర్సారెడ్డిలు ఇండియన్ ఎంబసీతో మాట్లాడి మృతదేహాన్ని తొందరగా తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ గల్ఫ్ సమితి కతర్ అధ్యక్షులకు సమాచారాన్ని అందించి స్వదేశానికి మృతి దేహం తీసుకవచ్చేలా కృషి చేస్తున్నట్లు ఇక్కడి మిత్రులు సంజీవ్ థామస్ తెలియజేశారు.

ప్రజావాణికి ఒక దరఖాస్తు



పిట్లంలో వినతిపత్రం అందజేస్తున్న చిల్లెర్గి గ్రామస్తులు

నవతెలంగాణ-పిట్లం/తాడ్వాయి

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఒకే ఒక్క దరఖాస్తు వచ్చినట్లు తహసీల్దార్ వేణుగోపాల్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చిల్లెర్గి గ్రామంలోని అసైన్‌మెంటు సర్వే నెంబర్ 267/2/1 గల భూమిలో బాన్సువాడ డివిజన్ కు చెందిన ఇరువురు అక్రమముగా దొంగ పట్టా చేసుకున్నారని , ఇట్టి భూమిలో 6 నెలలుగా రాత్రికి రాత్రి జెసిబి సహాయముతో చదును చేసి బోర్లు వేసి వారి కబ్జాలోకి తీసుకున్నారని వీరి దొంగ పట్టాను రద్దు చేయవలసిందిగా గ్రామ ప్రజలు కోరారని ఆయన వెల్లడించారు. కాగా గత ప్రభుత్వ హయంలో క్రీడా ప్రాంగణము కొరకు ఇట్టి స్థలమును కేటాయించినట్లు గ్రామ ప్రజలు తెలిపారని తహసీల్దార్ వివరించారు. 267/2/1 అసైన్ మెంట్ ల్యాండ్ పట్టాదారులు హై కోర్ట్ నాశ్రయించడం వల్ల కోర్టులో పెండింగ్ ఉందని త్వరలో కోర్టు ఉత్తర్వుల మేరకు చర్యలు తీసుకోనున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణికి ఫిర్యాదులు నిల్

తాడ్వాయి : తాడ్వాయి తహసీల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులేమీ రాలేవని తహసీల్దార్ రహీముద్దీన్ తెలిపారు.

అవాస్తవాలు నమ్మి ఆందోళన చెందొద్దు

- ఎల్లారెడ్డి సిఐ రవీందర్

నవతెలంగాణ-లింగంపేట్

అవాస్తవాలు నమ్మి ఆందోళన చెందొద్దని ఎల్లారెడ్డి సిఐ రవీందర్ అన్నారు. సోమవారం జంబి హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని జంబి హనుమాన్ దేవాలయములో ఫ్లెక్సీ కాలిపోయిన విషయంపై సమాచారం రాగానే పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారని తెలిపారు. ఫ్లెక్సీ కాలిపోయిన మాట వాస్తవమేనని, దానిపైన సీసీ ఫూటేజ్ పరిశీలిస్తున్నామన్నారు. కొంతమంది సోషల్ మీడియాలో లింగంపేట్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని, శాంతిభద్రతల ఏర్పడిందని, పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారని ప్రచారం చేశారు. అవన్నీ అవాస్తవాలని తెలిపారు. అలాంటి వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా పెట్రోలింగ్ ముమ్మరం చేస్తామన్నారు. ఆయన వెంట ఎస్సై అరుణ్, ఏఎస్సై ప్రకాష్‌నాయక్, కానిస్టేబుల్ జావ్యా నాయక్, సంజీవులు, డాక్టర్ అజయ్, బీజేపీ నేతలు కంచరీ మురళి, పెద్ది శివ్వయ్య, తల్వర్ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

నేటి అవగాహన సదస్సుకు హాజరుకావాలి

నవతెలంగాణ-తాడ్వాయి

ఈనెల ఆరవ తేదీన ప్రారంభమయ్యే కుల గణన సర్వేపై అవగాహన సదస్సు రేపు ఉదయం 11 గంటలకు ఉంటుందని ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఉంటుందని తెలిపారు. ఈ సదస్సుకు అంగన్‌వాడీ, కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామ కారోబార్లు హాజరు కావాలని సూచించారు.

ప్రజావాణి దరఖాస్తులను
పరిశీలించి చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



మాట్లాడుతున్న కలెక్టర్ అశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రజలు వారి సమస్యలపై ప్రజావాణిలో సమర్పించే అర్జీలను పరిశీలించి వారి పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. తన పరిధిలో లేని సమస్యలపై ఉన్నతాధికారులకు విన్నవించాలని సూచించారు. ఈ రోజు వివిధ శాఖలకు చెందిన (67) అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. ప్రజావాణి అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడారూ. ఇంటింటి సర్వే ఈ నెల 6 నుంచి పారంభించడం జరుగుతుందని తెలిపారు. ఎన్యుమరేటర్‌లకు పవర్ పాయింట్ ద్వారా మండల స్థాయిల్లో శిక్షణ నిర్వహించాలని అన్నారు. 10 శాతం మందిని అదనంగా ఎన్యుమరేటర్‌లను నియమించుకోవాలని తెలిపారు. సర్వే చేసేందుకు కావలసిన స్టేషనరీ సామాగ్రి సమకూర్చాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కార్యక్రమంలో భాగంగా ప్రతీ మండలంలో మాడల్ ఇళ్లు నిర్మించాలని తెలిపారు. వరి ధాన్యం సేకరణలో భాగంగా మండల, డివిజన్ స్థాయి కమిటీలను ఏర్పాటుచేయాలన్నారు. తహసీల్దార్, ఉప తహసీల్దార్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌లు ధాన్యం కొనుగులు కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. ధాన్యం తేమ శాతం, తూకం, ధాన్యం రవాణా తదితర అంశాలను పరిశీలించాలని పేర్కొన్నారు. వివిధ పత్రికలలో ప్రచురితమైన ప్రతికూల వార్తలకు సంబంధిత అధికారులు రిజాయిండర్స్ సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టులకు కులమత
ప్రాతిపదికలు ఉండవ్

- నిబంధనల ప్రకారమే అక్రిడిటేషన్ కార్డులు
- డీపీఆర్‌వో ఎన్.పద్మశీ

నవతెలంగాణ-నిజామాబాద్

'జర్నలిస్టులకు కులం, మతం అనే ప్రాతిపదిక ఉండదు. జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్న వారందరూ ఏ కులానికి, ఏ మతానికి చెందినా కూడా జర్నలిస్టులుగానే పరిగణించబడతారు. అర్హులైన జర్నలిస్టులు అందరికీ ప్రభుత్వ నిబంధనలను అనుసరిస్తూనే కలెక్టర్ అధ్యక్షతన జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ(డీఎంఏసీ) ఆమోదంతో అక్రెడిటేషన్ కార్డులు మంజూరు అవుతాయని' డీపీఆర్‌వో ఎస్.పద్మశ్రీ తెలిపారు. అక్రిడేషన్ కార్డులు అమ్ముకుంటున్నట్టు తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం ముసుగులో డి.లక్ష్మినారాయణ చేసిన ఆరోపణలను ఖండిస్తూ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వం ద్వారా అందాల్సిన సంక్షేమ పథకాలను నిజామాబాద్ డీపీఆర్ఓ అందకుండా చేస్తున్నారని సదరు వ్యక్తి ఆరోపించడం అవివేకమని మండిపడ్డారు. జర్నలిస్టులకు సంక్షేమ పథకాలను ఒక డీపీఆర్ఓ ఏవిధంగా అడ్డుకుంటారో విజ్ఞులైన జర్నలిస్టులు ఒక్కసారి ఆలోచన చేయాలని సూచించారు. బీసీ జర్నలిస్టుల పట్ల వివక్షత చూపుతున్నానని అభియోగం మోపడం అర్థరహితమని, జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్న వారందరినీ కులమతాల కతీతంగా జర్నలిస్టులుగా పరిగణిస్తారని తెలిపారు. ఈ విషయాన్ని తెలుసుకోకుండా బీసీ జర్నలిస్టులకు డీపీఆర్ఓ అక్రెడిటేషన్ కార్డులను ఇవ్వకుండా సంక్షేమ పథకాలను అడ్డుకుంటున్నారని ఆరోపిం చడం సరికాదని, తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న డి.లక్ష్మినారాయణపై తగు చర్యల కోసం ఉన్నతాధికారులకు నివేదించినట్టు తెలిపారు. ఆయన ఆరోపణలను విచారణ చేయకుండా వార్తగా పలు పత్రికల్లో ప్రచురించడాన్ని ఖండించారు.

ఫోక్సో చట్టం కింద వ్యక్తి రిమాండ్

నవతెలంగాణ-రామారెడ్డి

మైనర్ బాలికపై లైంగికదాడి చేసి గత నెల 16న బాల్యవివాహం చేసుకున్న వ్యక్తిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్సై నరేష్ సోమవారం తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన ఐలాపుర శ్రీధర్ అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికపై లైంగికదాడి చేసి బాల్యవివాహం చేసుకున్న సమాచారంతో సిడబ్ల్యుసి వారు బాలికను రెస్క్యూ హోమ్‌కు తరలించి విచారించారు. జీపీ కార్యదర్శి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నిందితుడు ఐలాపురం శ్రీధర్‌ను అదుపులోకి తీసుకొని డి.ఎస్.పి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో విచారణ జరిపి రిమాండ్‌కు తరలించారు. తెలిపారు. బాల్యవివాహం నిర్వహించిన మైనర్ బాలిక తల్లిపై, శ్రీధర్ తల్లి దండ్రులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని ఎస్సై తెలిపారు.

శ్రమ దోపిడీ గురవుతున్నాం..

- డిఇ కార్యాలయం ఎదుట ఆర్టిజెన్ కార్మికుల నిరసన

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

విద్యుత్ శాఖలో పనిచేస్తున్న తాము శ్రమదోపిడీకి గురవుతున్నట్టు ఆర్టిజన్ కార్మికులు వాపోయారు. సోమవారం హెచ్.బి 2 ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని డిఇ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. స్టాండింగ్ ఆర్డర్ ప్రకారం ప్రతిరోజు 8 గంటల పని ప్రకారం 240 గంటలు పని చేయాల్సిన చోట అంతకుమించి ఎక్కువ పని దినాలు చేయిస్తున్నారని అన్నారు. షిఫ్ట్ ప్రకారం ఎన్ని గంటల పని కల్పించాలని అధికారులకు వినతిపత్రం అందించారు.

ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి

- జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి



మాట్లాడుతున్న జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కేజీబీవీలో విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ హాస్టల్లో, గురుకులాలతోపాటు ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులకు డైట్, కాస్మోటీస్ చార్జీలను పెంచి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేసి, పట్టించుకున్న పాపన పోలేదని ఎద్దేవా చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గి రెడ్డి మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మా గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంబాయి ప్రసాద్, నా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బండి ప్రవీణ్, దుంపల బాలరాజు, మహమ్మద్ అనీఫ్, చింతకుంట కిషన్, పోతుల పెద్ద భాస్కర్ రెడ్డి, నామాల రవి, పిప్పిరి గణేష్, బాపురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వందల సంఖ్యలో వాహనాలు
ప్రభుత్వ ఆదాయానికి గండి

- ఓవర్ లోడ్లతో అడ్డు దారి గుండా
- క్యూ కడుతున్న సరుకుల వాహనాలు
- పట్టించుకోని ప్రభుత్వ అధికారులు



ఓవర్ లోడ్‌తో అడ్డదారి గుండా వెళ్తున్న వాహనాలు

నవతెలంగాణ-మద్నూర్

రాత్రింబవళ్లు వందల సంఖ్యలో వాహనాలు అడ్డు దారి గుండా తరలి వెళ్తున్నాయి. మండల కేంద్రం మీదుగా పెద్ద తడగూర్ రోడ్డు గుండా మహారాష్ట్రకు అక్రమ రవాణా రోజురోజుకు పెరుగుతుంది. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేందుకు అడ్డుదారు గుండా ఓవర్‌లోడు సరుకు లారీలు క్యూ కడుతున్నాయి. ఈ అడ్డు దారి హైవే రోడ్డుగా మారింది. ఇలాంటి అక్రమ రవాణా పట్ల ప్రభుత్వ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆరోపణలు మండల ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. అక్రమ రవాణమూలంగా రోజుకు లక్షల్లో కోల్పోతున్న ఆదాయాన్ని రాబట్టడంలో అధికారులు దృష్టి పెట్టలేకపోతున్నారు. అడ్డుదారికి అదుపు లేకుండా పోతుంది.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అడ్డుదారి గుండా వెళ్లే అక్రమ వాహనాల పట్ల అడ్డుకట్ట వేయవలసిన అవసరం ఉందని ఈ రహదారి గుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని మండల ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

తూకంలో తరుగు తీయొద్దు



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ జెడ్పిటిసి

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

వరి ధాన్యం తూకం వేసేటప్పుడు తరుగు తీయొద్దని మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నెలకొండ తండాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభ సమయంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తరుగు తీయొద్దని చెప్పారని, కానీ ప్రస్తుతం 40 కేజీల బస్తాకు రెండు వందల ఇరవై గ్రాములు తూకం వేస్తున్నట్లు ఆయన తెలిపారు. సంచి బరువుతో కలిపితే కేవలం 40 కేజీల 75 గ్రాములు మాత్రమే జోకాలని 150 గ్రాములు అధికంగా తూకం వేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రజావాణికి హాజరయ్యేది
తహసీల్దార్, మూడు శాఖలే



ప్రజావాణికి హాజరైన తహసీల్దార్, మూడు శాఖల అధికారులు

నవతెలంగాణ-మద్నూర్

ప్రతి సోమవారం మండల కేంద్రంలోనీ తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఎన్ని వారాలైనా హాజరయ్యేది తహసీల్దార్‌తో పాటు మరో మూడు శాఖల అధికారులు మాత్రమే కనిపించడం విశేషం. మండల కేంద్రంలో ముఖ్యమైన శాఖలు ఎన్నో ఉన్నప్పటికీ ఏదేదో మూడు శాఖలు హాజరవుతున్నారు. మిగతా శాఖలు ఎన్నో ఉన్నప్పటికీ గైరాజరైన శాఖల పట్ల ఉన్నత అధికారులు దృష్టి పెట్టడంలేదు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో తహసీల్దార్ ఎండి మూజిబ్‌తో పాటు ఎంపీడీవో రాణి, ఆరోగ్యశాఖ ఏఎన్ఎం, ఐకెపి శాఖ అధికారులు మాత్రమే పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-రామారెడ్డి

బాధిత కుటుంబాలకు పలువురు ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన కటికే సంతోష్ మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.3000 ఆర్థిక సహాయాన్ని అభయ హస్తం సిండికేట్ ద్వారా సభ్యులు అందజేశారు. పోసానిపేట గ్రామానికి చెందిన తాడువాయి లక్ష్మణ్ ప్రమాదంలో గాయపడి కాలుకు ఆపరేషన్ చేయగా తోటి మిత్రులు బాధితుడికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

చేప పిల్లల పంపిణీ



చేప పిల్లలను పంపిణీ చేస్తున్న పలువురు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ఆయా గ్రామాలకు ఉచిత చేప పిల్లలు పంపించినట్టు మత్స్య పారిశ్రామిక సహకార మండల అధ్యక్షులు, జిల్లా డైరెక్టర్ బెస్త సాయిలు ఆధ్వర్యంలో మత్స్యకారులకు సోమవారం పంపిణీ చేశారు. మండలంలో 15 సొసైటీల పరిధిలో 63 చెరువుల గాను 8 లక్షల 50 వేల చాప పిల్లలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. 15 సొసైటీలో పరిధిలో 1200 మంది మత్స్యకారులు చేపలు పట్టుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలన్నారు. ప్రభుత్వం ఉచిత చేప పిల్లలను పంపించేస్తున్నప్పటికిని వాటిని కాపాడే బాధ్యత పెంచే బాధ్యత మత్స్యకారులదే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్, మండల వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్, జిల్లా మత్స్య పరిశ్రమక శాఖ ఫీల్డ్ ఆఫీసర్ సురేష్, సిబ్బంది శ్వేత, నరేష్, జిల్లా డైరెక్టర్‌లు, సాయిలు గ్రామపంచాయతీ కార్యదర్శులు, మత్స్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

కులగణనలో యాదవ కుటుంబాలు పాల్గొనాలి

నవతెలంగాణ-కామారెడ్డి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కులగణనలో జిల్లా వ్యాప్తంగా ఉన్నయాదవ కుటుంబాలు పాల్గొనాలని యాదవ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంభాల లక్ష్మణ్ యాదవ్ అన్నారు. సోమవారమిక్కడ మాట్లాడుతూ ఎలాంటి తప్పులకు తావు లేకుండా అన్ని వివరాలు క్షుణ్ణంగా అడిగి కరెక్ట్‌గా నమోదు చేయాలని ఆ విధంగా సంబంధిత అధికారులకు శిక్షణ ఇచ్చి ఈ కులగణనకు పంపాలన్నారు. ఎలాంటి పొరపాట్లు దొర్లగుండా తగిన జాగ్రత్తలు తీసుకొని కుటుంబ వివరాలు తీసుకోవాలని ఆర్థిక పరిస్థితులు ఉపాధి అవకాశాలు విద్య మొదలు అంశాలలో క్షుణ్ణంగా సజావుగా ఈ కుల గణన చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో గొల్లవాడ యాదవ సంఘం అధ్యక్షుడు అశోక్ యాదవ్, కార్యదర్శినరేష్ యాదవ్, అశోక్ నగర్ యాదవ్, సంఘ ప్రధాన కార్యదర్శి మురళి యాదవ్, వెంకట్ యాదవ్, కిషన్ యాదవ్, రమేష్ యాదవ్, రాజు యాదవ్, ప్రకాష్ యాదవ్, భాను ప్రసాద్ యాదవ్, శేఖర్ యాదవ్, వెంకట్ యాదవ్, చందు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
మంగళవారం | నవంబర్ 05, 2024 | www.navatelangana.com

ఆర్మూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు నియామక పత్రాలు అందజేత

- సన్మానించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని తొర్లికొండ గ్రామానికి చెందిన కనక రవి, గన్య తండకు చెందిన పీర్ సింగ్‌కు ఆర్మూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నియామక పత్రాలను అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్నారెడ్డి, మునిపెల్లి సాయి రెడ్డి, అర్గుల్ రాజేందర్, మాజీ సర్పంచులు బాలకిషన్, నర్సారెడ్డి, మండల మాజీ వైస్ ఎంపీపీ జితేందర్, కొలి ప్యాక్ మాజీ ఎంపీటీసీ మద్దుల రమేష్, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ శ్రీపతి శేఖర్, నాయకులు పాల్గొన్నారు.


నియామక పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

కళ్యాపూర్‌లో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కల్యాపూర్ గ్రామంలో సోమవారం పశువులకు గాలి కుంటి వ్యాధి నివారణ టీకాలను పంపిణీ చేసినట్లు పశు వైద్య అధికారి డాక్టర్ విట్టల్ తెలిపారు. పశు సంపదను కాపాడుకోవడానికి ప్రభుత్వం ఉచితంగా గాలికుంటు వ్యాధి టీకాలను పంపిణీ చేసిందని, దీన్నిరైతులు సద్వినియో గం చేసుకోవాలని ఆయన కోరారు. తెల్లజాతి పశువులు 99, నల్ల జాతి పశువులు 320 పశువులకు టీకాలను అందజేశామని చెప్పారు. కార్యక్రమంలో జూనియర్ పశు వైద్య అధికారులు నాగరత్న, గంగరాజు, సిబ్బంది లక్ష్మణ్, నవీన్, గోపాల్ మిత్ర యశ్వంత్, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


పశువుకు టీకా వేస్తున్న వైద్యాధికారి

జనావాసాలనుంచి రైస్ మిల్ తరలించాలని వినతి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ గ్రామంలో జనావాసాల మధ్య నిబంధనలకు విరుద్ధంగా ఉన్న రైస్ మిల్లును తరలించాలని కోరుతూ రైస్ మిల్ బాధిత కుటుంబాల సభ్యులు సోమవారం తహసిల్దార్ ఆంజనేయులుకు వినతి పత్రం అందజేశారు. రెండు టన్నుల కెపాసిటీ ఉన్న రైస్ మిల్ మూలంగా గత కొన్ని సంవత్సరాలుగా వస్తున్న దుమ్ము ధూళి కారణంగా రైస్ మిల్ చుట్టుపక్కల నివాసాలు ఉన్న కుటుంబాల సభ్యులకు తీవ్రమైన శ్వాసకోస వ్యాధులు వస్తున్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. రైస్ మిల్ మూలంగా మరికొందరు ఇతరత్రా అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయమై గ్రామపంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు చేపట్టలేదని పేర్కొన్నారు. ప్రజా ఆరోగ్యలకు సంబంధించిన సమస్య అయినందున సత్వరం జనావాసాలకు దూరంగా రైస్ మిల్లును తరలించాలని కోరారు. కార్యక్రమంలో రైస్ మిల్ బాధిత కుటుంబాల సభ్యులు పోతు గణేష్, జిందం రమేష్, తక్కురి లింగన్న, దేవ్ భూమన్న, తక్కురి హన్మాండ్లు, తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు సన్మానం


సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ సాయరెడ్డి

నవతెలంగాణ-వర్ని (చందూర్)

మండలంలోని ఎంపీడీఓ, తహసీల్దార్, గ్రామ పంచాయతీ కార్యాలయలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన అధికారులను చందూర్ గ్రామ మాజీ సర్పంచ్ కర్లం సాయరెడ్డి శాలువతో సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. నూతన మండలంలో అన్ని శాఖలలో విధులు నిర్వహించి ప్రజలకు వారి సేవలను అందించారాని అభినందనలు తెలిపారు. కొత్తగా మండలంలో విధులలో చేరిన అధికారులకు కూడా స్వాగతం పలికారు. ఇప్పటికి, ఎప్పటికి అధికారుల సేవలు అలాగే నిర్వహిస్తారని తన అభిప్రాయంను వ్యక్తం చేశారు. తదుపరి మాజీ సర్పంచ్ కర్లం సాయరెడ్డి, మాజీ ఎంపీపీ లావణ్య రాంరెడ్డి, సోసైటీ చైర్మన్ ప్యారం అశోక్‌లను గ్రామ పెద్దలు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నిలవతి, మాజీ ఎంపీపీ లావణ్య రాంరెడ్డి, తహసీల్దార్ శాంత, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, ఎంపీఓ మాధురిమ, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లు కూలినవారికి ఇండ్లు కట్టించాలి

- కేవీపీఎస్

నవతెలంగాణ-సిరికొండ

పేద వారిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని సిరికొండ మండల కేవీపీఎస్ మండల అధ్యక్షుడు మహేష్ అన్నారు. మండలంలోని నర్సింగ్ పల్లి గ్రామాన్ని కేవీపీయస్ జిల్లా నాయకులు కొండ గంగాధర్ సోమవారం సందర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి పది నెలలు గడుస్తున్నా ఇల్లు లేని వారికి గృహ లక్ష్మి కింద ఇల్లు కట్టిస్తామని, సొంత స్థలమున్న వారికి ఐదు లక్షలు మంజూరు చేస్తామని చెప్పి అమలుచేయడంలేదన్నారు. నర్సింగ్‌పల్లి గ్రామంలో పలువురు పేదలకు వర్షాలకు ఇల్లు కూలిపోయి ఆశ్రయం లేకుండా అయిందని, కిరాయిలకు ఉండే స్థోమత కూడా లేదని, తక్షణమే ప్రభుత్వం సర్వే చేసి ఇల్లు లేని వారికి ఇల్లు కట్టించాలని గంగాధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

మానవ గణన యంత్రం శకుంతలదేవి స్ఫూర్తితో గణితంపై ఆసక్తిని పెంచుకోవాలి


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ నర్సయ్య

నవతెలంగాణ-సిరికొండ

గణితమే జీవితంగా భావించిన అపర మేధావి, మానవ గణన యంత్రం శకుంతల దేవి స్ఫూర్తితో విద్యార్థులు గణితంపై ఆసక్తిని పెంచుకోవాలని సత్యశోధక్ ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు. ప్రపంచ ప్రసిద్ధ గణిత, ఖగోళ జ్యోతిష్య శాస్త్రవేత్త, 'హ్యూమన్ కంప్యూటర్' శకుంతల దేవి 95వ జయంతిని సత్యశోధక్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సయ్య మట్లాడుతూ రెండు 13 అంకెల సంఖ్యలను గుణించి 28 సెకన్ల వ్యవధిలోనే సమాధానం చెప్పి సంచలనం సృష్టించిన శకుంతలా దేవి అపర మేధస్సుకు మారు పేరుగా నిలిచిందన్నారు. ఆరేళ్ల ప్రాయంలో యూనివర్సిటీ ఆఫ్ మైసూర్‌లో, ఎనిమిదేళ్లప్పుడు అన్నామల్కై వర్సిటీలో గణితంలో తనకున్న ప్రావీణ్యాన్ని ఆమె బహిరంగంగా ప్రదర్శించడం, 201 అంకెలున్న సంఖ్యకు 23వ వర్గాన్ని ఆమె తన మనసులోనే గుణించి 50 సెకన్లలో సమాధానం చెప్పి ప్రపంచం దృష్టిని ఆకర్షించిన గొప్ప మేధావి శకుంతలా దేవి అని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన ఉపన్యాసం పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్య క్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

జిల్లాస్థాయి వాలీబాల్ విజేత కమ్మర్‌పల్లి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ విజేతగా కమ్మర్‌పల్లి వాలీబాల్ జట్టు నిలిచినట్టు జట్టు మెంటర్ ఉట్నూర్ చైతన్య సోమవారం తెలిపారు. ఆదివారం రాత్రి సిరికొండ మండలంలోని కొండాపూర్ గ్రామంలో నిర్వహించిన నిజామాబాద్ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌లో కమ్మర్‌పల్లి విజేతగా నిలిచిందన్నారు. టోర్నమెంట్‌లో 44 జట్లు పాల్గొనగా కమ్మర్‌పల్లి ప్రథమ స్థానం, కొండాపూర్ ద్వితీయ స్థానం సాధించినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిరికొండ ఎస్ఐ కేఎల్ రాము, సింగర్ మహేందర్ విజేత జట్లను అభినందించి, బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి గెలుపొందిన కమ్మర్‌పల్లి జట్టుకు కప్పుతోపాటు, రూ.10వేలు నగదు బహుమతి, ద్వితీయ స్థానంలో నిలిచిన కొండాపూర్ జట్టుకు కప్పుతో పాటు రూ.5వేలు నగదు బహుమతిని అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆర్గనైజర్స్ వాసు, నరేష్, పీర్సింగ్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నన్నారు.

ప్రజాపాలన పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం ధాంబికాలు

- మాజీ సర్పంచుల అరెస్టు అక్రమం
- బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ప్రజా పాలన పేరిట డాంబికాలు చెప్పుకొనే కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ సర్పంచులను తమ అధికార బలంతో అరెస్టు చేయడం అక్రమమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్ మండిపడ్డారు. సోమవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్ బిల్లులు అడిగితే మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లను, ఉప సర్పంచ్‌లను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తీసుకురావడాన్ని ఈఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పల్లెల్లో పనులు చేసి బిల్లులు అడిగితే గ్రామ ప్రథమ పౌరులను ముందస్తు అరెస్టు చేయడం దురదృష్టకరమన్నారు. అప్పులు తెచ్చి ప్రజలకే పనులు చేశారని, దానికి డబ్బులు ఇవ్వమని అడిగితే ఈ ప్రభుత్వానికి ఎందుకు ఇంత కోపమో అర్థం కావడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సర్పంచుల బిల్లును వెంటనే చెల్లిస్తామని డాంబికాలు పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి సంవత్సరం దగ్గరకొస్తున్న ఇప్పటివరకు నయా పైసా కూడా చెల్లించకపోవడం వారి అబద్ధపు కోరు మాటలకు నిదర్శనం అన్నారు. రూ. లక్షన్నర బిల్లులు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ, రూ. లక్ష కోట్లతో మూసి ప్రక్షాళన చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. అరెస్టు చేసిన మాజీ సర్పంచులను తక్షణమే విడుదల చేసి, బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో దొమ్మరి చౌడు తండా మాజీ సర్పంచ్ గుగులోతు భాస్కర్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు కొత్తపల్లి రఘు, సొసైటీ డైరెక్టర్ రేంజర్ల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.


కమ్మర్‌పల్లి: మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దేవేందర్



ముప్కాల్: మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

డిచ్‌పల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని, శాంతియుతంగా నిరసన తెలుపడానికి వెళ్తున్న మాజీ సర్పంచులను అరెస్టు చేయడం హేయమైన చర్య అని మాజీ సర్పంచ్లు మండిపడ్డారు. వారికి రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

డిచ్ పల్లి, ఇందల్ వాయి మండలంలోని బీఆర్ఎస్ మాజీ సర్పంచులను తెల్లవారుజామున 4 గంటలకు పోలీసులు ఇంటి వద్ద అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. హైదరాబాద్ సచివాలయ ముట్టడికి వెళున్న సర్పంచులను అరెస్టు చేసి నిర్బంధించడం అమానుషమని, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును కాంగ్రెస్ ప్రభుత్వం కాల రాస్తుందని సర్పంచ్లు ఆరోపించారు. గ్రామాల అభివృద్ధి కోసం వడ్డీలకు తెచ్చామని, ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించడం కోసం తమ సమయాన్ని, ఆస్తులను తాకట్టు పెట్టి గ్రామాలను గాడిలో పెట్టామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బకాయిలను ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుందని వాపోయారు. వెంటనే బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో మాజీ ఎంపీపీ బాధవత్ రమేష్ నాయక్,పాశం కుమార్, అంబర్ సింగ్, మోహన్ నాయక్, అరటి రఘు, నరేష్, నర్సయ్య, తిరుపతి, పత్తి ఆనంద్ ,మోజీరామ్,సర్దార్ సింగ్, పద్మారావు, ఆనంద్ కుమార్, మోహమ్మద్ యూసుఫ్ తదితరులు ఉన్నారు.

ఏర్గట్ల : మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని బీఆర్ఎస్ పార్టీ తరపున ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పూర్ణానందం, మాజీ ఎంపీపీ ఉపేంధర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ జక్కని మధుసూదన్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు గడిచిన బిల్లులు చెల్లించలేదని, అందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలనుకున్న మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్‌లను తెల్లవారుజామున సోమవారం 4 గంటలకు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని బీఆర్ఎస్ పార్టీ తరపున ఖండిస్తున్నామని తెలిపారు. అరెస్ట్ అయిన మాజీ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు మాట్లాడుతూ.. గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను చెల్లించకపోతే పోరాటం చేస్తామని తెలిపారు.

ముప్కాల్ : రాష్ట్రంలో మాజీ సర్పంచుల బిల్లుల బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచులు బకాయిలు విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర రాజధానిలో నిరసన ప్రదర్శనలు తెలిపితే వారిని ప్రభుత్వం అరెస్టు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన (చలో అసెంబ్లీ ముట్టడి) కార్యక్రమంలో పాల్గొనడానికి సోమవారం హైదరాబాద్ వెళ్తున్న మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులను ముప్కాల్ పోలీసులు తెల్లవారుజామున అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారి వారి పూచీకత్తుతో విడుదల చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్ రెడ్డి, సామ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు మట్ట సందీప్, మారెల్లి విష్ణు, ఆకుల రాజేశ్వర్, పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, రాజ్ గంగాధర్ తదితరులు ఉన్నారు.

జనవరి నుంచి సన్నబియ్యం పంపిణీ చేస్తాం

- సమాజంలో అందరూ బాగుండాలని కుటుంబ సమగ్ర సర్వే నిర్వహిస్తున్నాం
- మహిళలను కోటీశ్వరులు చేయాలని ప్రభుత్వ ధ్యేయం
- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

జనవరి ఒకటి నుంచి ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. సమాజంలో అందరూ బాగుండాలని కుటుంబ సమగ్ర సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలందరిని కోటీశ్వరులు చేయాలని ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకున్నదని అన్నారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే భూపతిరెడ్డి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఏ కులంలో ఎంతమంది ఉన్నారు అనేది తెలుసుకొని ఫ్యూచర్లో రిజర్వేషన్ ఏ విధంగా నిర్ణయించాలో తెలుస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 22 లక్షల మందికి రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఒక్కొక్క రైతు కుటుంబానికి మూడు లక్షల రూపాయలు రుణం ఉంటే బ్యాంకుకు వెళ్లి ఒక లక్ష చెల్లిస్తే మిగతా 2 లక్షల రూపాయలు వెంటనే రుణమాఫీ వర్తిస్తుందని అన్నారు. జనవరి ఒకట నుంచి ప్రతి రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం ఇవ్వాలన్న ఆలోచనతో సన్న రకం పండించిన వారికి కింటాలపై వందల రూపాయలు ఇస్తున్నామన్నారు. ప్రభుత్వ హాస్టల్లో ఉన్న ఎనిమిది లక్షల మంది విద్యార్థులకు కాస్మెటిక్ ఛార్జీలు పెంచడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్, తాసిల్దార్ కిరణ్మయి , ఎంపీడీవోసతీష్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముని పల్లి సాయి రెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు గోర్తె రాజేందర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, జక్రాన్‌పల్లి మాజీ సర్పంచ్ బాలకిషన్, నాయకులు పాల్గొన్నారు.


కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

రైస్‌మిల్‌లో వడ్లు అన్‌లోడ్ కాకపోతే డిఎస్‌ఓతో మాట్లాడాలి

- జాయింట్ కలెక్టర్ అంకిత్


మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రైస్ మిల్లులో వడ్లు అన్‌లోడ్ కాకపోతే వెంటనే జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారితో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా చూడాలని జాయింట్ కలెక్టర్ అంకిత్ అన్నారు. సోమవారం ఇందల్‌వాయి మండలంలోని సంస్థాన్ సిర్నపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంను ఆకస్మికంగా సందర్శించారు. రైతులు కేంద్రాలకు సద్వినియోగం చేసుకోవాలని ప్రతి గింజా కొనుగోలు చేస్తామని ఆయన అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించిన త్వరగా అన్‌లోడ్ కావడం లేదని ఐకెపి సభ్యులు జాయింట్ కలెక్టర్ అంకిత్ దృష్టికి తీసుకుని వచ్చారు. వెంటనే స్పందించి డిఎస్‌తో ఫోన్‌లో మాట్లాడి త్వరితగతిన అన్‌లోడ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ వెంట డియర్ డిఓ, డియర్ డిఎ పిడి సాయగౌడ్, తహసీల్దార్ వెంకట్రావు, మండల రెవెన్యూ అధికారి మోహన్, సహకార సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఎపిఎం సువర్ణ, సిసి ఉదయ్ కుమార్, విఓఎ, తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-రెంజల్/పోతంగల్

మండలంలోని బాగేపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏపీఎం చిన్నయ్య కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకుని లాభాలు పొందాలని ఆయన సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యం 2,320 కామన్ ధర 2300 ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు పి.సాయిలు, సురేందర్ గౌడ్, సాయిబాబా గౌడ్, సిసి, శివకుమార్, రైతులు సాయిరాం, నరేష్, గ్రామ అధ్యక్షులు పాల్గొన్నారు.

మండలంలోని గండిగుట్ట గ్రామంలో సోమవారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏపీఎం చిన్నయ్య ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సిసిలు భాస్కర్, శివకుమార్, సిఏలు వరలక్ష్మి, బాలరాజు, మహిళ సంగం అధ్యక్షులు సౌజన్య, సుచరిత, రైతులు రాంబాబు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్

రెంజల్ సింగిల్ విండో ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రలతో పాటు, ఐడిసిఎంఎస్ కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ శ్రావణ్ కుమార్ సోమవారం తనిఖీ చేశారు. రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సిబ్బంది కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరించాలని సూచించారు. కొనుగోళ్లకు గన్ని బస్తాలు అవసరమని సీఈవో ఇంద్రసేన్ ఆయన దృష్టికి తీసుకురాగా, త్వరలో 2000 బస్తాలను పంపనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఎమ్మార్వై రవికుమార్, కార్యదర్శి ఇంద్రసేన్, సిబ్బంది కిషోర్, శ్రీనివాస్, వీరన్న గుట్ట గ్రామ కార్యదర్శి రాజు, తదితరులు పాల్గొన్నారు.

పోతంగల్ : మండలంలోని హంగర్గఫారంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసి చైర్మన్ గైక్వాడ్ హనుమంతు, మాజీ జడ్పిటిసి, ప్రస్తుత మండల కాంగ్రెస్ అధ్యక్షులు పుప్పాల శంకర్ సోమవారం ప్రారంభించారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్


మాట్లాడుతున్న ఎంపీడీవో

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలో ఈనెల 6 నుంచి మొదలయ్యే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఎన్నిమరేటర్లకు, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. టిఓటిలచే ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ..ఇప్పటికే గ్రామాల్లో కుటుంబాలకు గుర్తింపు సర్వే నిర్వహించినందున, కుటుంబం వివరాలను ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మేట్లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలన్నారు. కుటుంబ యజమాని తెలిపిన వివరాలను మాత్రమే సర్వేలో పొందుపరచాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, మండల విద్యాధికారి ఆంధ్రయ్య, మండల పంచాయతీ అధికారి సదానంద్, ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు గంగ హంస, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శరత్, పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, వివోఏలు, సర్వే సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

హత్య చేసిన వారే సానుభూతి తెలుపుతున్నారా?

- మాజీ సర్పంచ్‌ల బిల్లులపై వేముల తీరుపై మానాల ఫైర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

హత్యచేసిన వారే సానుభూతి తెలుపుతున్నారా.. అని ప్రశాంత్ రెడ్డి తీరుపై రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి మండిపడ్డారు. సర్పంచుల సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు స్పందించిన విధానం చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందని, మరి ముఖ్యంగా బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి సర్పంచుల సమస్యలపై మాట్లాడుతుంటే హత్య చేసిన వారే సానుభూతి తెలుపుతున్నట్టు ఉందన్నారు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రెండు సంవత్సరాలు సర్పంచులకు బిల్లులు ఇవ్వకుండా పెండింగ్‌లో పెట్టి, ఉద్యమాలు చేసిన సర్పంచులను జైల్లో పెట్టించిన చరిత్ర బీఆర్ఎస్ నాయకులదన్నారు. కానీ ఇప్పుడు వారు సర్పంచుల సమస్యలపై మాట్లాడడం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని ఎద్దేవా చేశారు. సర్పంచులు ఒక్కసారి ఆలోచించాలని గతంలో మీకు ఎలాంటి ఇబ్బందులు కల్పించిన వారే ఇప్పుడు మీ సమస్యల పట్ల స్పందిస్తున్నారని అన్నారు. మీ డబ్బులు ఆలస్యం కావడానికి కారకులు ఎవరో మీరు ఆలోచించుకోవాలని తెలిపారు. కచ్చితంగా సర్పంచుల సమస్యలపై ప్రభుత్వం ముందుకు వస్తుందని, గతంలో ఏడు లక్షల కోట్ల అప్పుతో పాటు 60 వేల కోట్ల బకాయిలను మిగిల్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీదని అన్నారు. అందులో సర్పంచ్‌ల బిల్లులు, కాంట్రాక్టర్ల బిల్లులు, ఎంపీటీసీలకు ఇచ్చిన నిధులు, ఫీజు రీయింబర్స్‌మెంట్, సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి లాంటి ఎన్నో బకాయిలను పెండింగ్‌లో పెట్టిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మీ సమస్య పట్ల అవగాహన ఉందని, సర్పంచ్‌ల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందని తెలిపారు. సర్పంచ్‌లకు రావాల్సిన బిల్లులు పెండింగ్ పెట్టిన ప్రశాంత్‌రెడ్డి వాస్తవాలను తెలపాలని, కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద సర్పంచ్‌ల బిల్లులు చెల్లించే ప్రణాళిక ఉందన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

నవతెలంగాణ - మాక్లూర్

మండలంలోని వల్లభాపూర్ గ్రామాలో పశు వైద్య, పశు సంవార్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను పశు వైద్యాధికారులు డా. కిరణ్ దేశ్ పాండే, ఉమామ సహెర్ అధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 330 పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. ఈ సందృంగా వారు మాట్లాడుతూ ప్రతిరైతు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని అన్నారు. ఈ వ్యాధి వల్ల పాల ఉత్పత్తి తగ్గుతుందని, అతిజ్వరం కలిలో పుండ్లు, నోటి పండ్లు ఎక్కువగా ఉంటాయని తద్వారా పునరుత్పత్తి సామర్థ్యం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఎల్ ఓ వినిత, జేవీఓ కల్యాణి, విఏ పాశా గంగధర్, ఓ ఎస్ పుష్ప, హెచ్ఏ. మహేశ్వరి, గోపాలమిత్ర సుధీర్, రైతులు పాల్గొన్నారు.

ఎస్‌జిటి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడికి సన్మానం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మాసం శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడిగా దోన్‌పాల్ అశోక్ ఎన్నికైన సందర్భంగా యూనియన్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల ఎస్‌జిటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వారిని అభినందించి, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మాసం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సెకండరీ గ్రేడ్ టీచర్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మండల ఎస్‌జిటి అధ్యక్షులు పసుపుల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సంతోష్, ఉపాధ్యక్షులు రాధా కిషన్, కోశాధికారి బుజ్జేటి రవీందర్, మండల అధ్యక్షురాలు శ్యామల, కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పదేండ్ల పాలనలో
బిజెపి, బీఆర్‌ఎస్‌కు కులగణన గుర్తుకు రాలేదా..?

- సర్వేకు ఇంటికి వచ్చే అధికారులకు సహకరించాలి
- రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి.

10 ఏళ్ల బిజెపి, బీఆర్ఎస్ పాలనలో కులగణన గుర్తుకు రాలేదా అని ? ఈనెల 6న చేపట్టే కులగణన సర్వేకు ఇంటికి వచ్చే అధికారులకు పూర్తి వివరాలు అందజేసి ప్రతి ఒక్కరు సహకరించాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ఎస్ఎల్‌జి ఫంక్షన్ హాల్‌లో కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి మాట్లాడుతూ పదేళ టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని, ఆ పాత బకాయలు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఇప్పటికే మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ, రెండువందల యూనిట్ల కరెంటు ఫ్రీ, 500 కే గ్యాస్ సిలిండర్ను అందజేస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలుపుకుంటామని, 2 లక్షల రుణమాఫీ ఇచ్చిన మాట ప్రకారం చేస్తామని, ఇంకా కొందరు రైతులు మిగిలారని రెండు మూడు నెలల్లోపు వారందరికీ రుణమాఫీ తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఎమ్మెల్యే వివరించారు. త్వరలోనే సర్వే పూర్తి అయిన వెంటనే డిజిటల్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని, కుల గణన పూర్తయిన తర్వాత సంక్షేమ పథకాల అమలు, తదితర వాటిపై ఒక నిర్ణయం తీసుకొని అందరికీ లబ్ధి చేకూర్చే విధంగా చూస్తామన్నారు. 150 ఇళ్లకు ఒక టీంను ఏర్పాటు చేశామని, నియోజకవర్గంలో నిరంతరయంగా విద్యుత్ సరఫరా కావడంతో మూడు నుండి నాలుగు లక్షల క్వింటాళ్ల వరి ధాన్యం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. నాలుగు మండలాలకు మూడు కోట్ల 45 లక్షల రూపాయల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశామని, ముఖ్యమంత్రి సహాయనిధిలో భాగంగా ఒక కోటి 45 లక్షల రూపాయలు చెక్కులను అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్,మండల అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, మోత్యారి నవీన్ గౌడ్, డిసిసి డెలిగేట్ సుధాకర్, సీనియర్ నాయకులు కంచెట్టి గంగాధర్, రూరల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసని శ్రీనివాస్, సంతోష్ రెడ్డి, ఎల్ఐసి గంగాధర్ డాక్టర్ శాదుల్ల, ధర్మ గౌడ్, డైరెక్టర్ రాజేశ్వర్, మోహన్ రెడ్డి, చైర్మన్లు రామచందర్ గౌడ్, చింతల కిషన్, బొక్క గంగాధర్, మాజీ కోఆప్షన్‌సభ్యులు శ్యాంసన్, వాసుబాబు, లచ్చుమొళ్ల దత్తాద్రి, నాయకులు పాల్గొన్నారు.

ఖిల్లా రామాలయాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దాలి
రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

అపురూప శిల్పకళా నిలయంగా చారిత్రాత్మక ప్రసిద్ధి చెందిన డిచ్ పల్లి ఖిల్లా రామాలయాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సూచించారు. సోమవారం టూరిజం అండ్ ఎండోమెంట్ అధికారులతో కలిసి రామాలయాన్ని సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం టూరిజం డెవలప్మెంట్లో భాగంగా జ్ఞానసరస్వతి దేవాలయం బాసరకు వెళ్లే భక్తులు తమ ప్రయాణంలో డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం, రూరల్ మండలం మల్కాపూర్ వద్ద గల అనంత పద్మనాభ స్వామి దేవాలయం, అలాగే ప్రాజెక్టు రామడుగు ను సందర్శించేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో యాత్రికులకు ఆహ్లాదకం కలిగించేలా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో టూరిజం అధికారులు, డిచ్పల్లి ఖిల్లా రామాలయ చైర్మన్ జంగం శాంతయ్య, డిచ్పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమృతాపూర్ గంగాధర్, మాజీ ఎంపీపీ చిన్నోల్ల నర్సయ్య, పార్టీ సీనియర్ నాయకులు మునిపల్లి సాయిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా హెల్త్ క్యాంప్

- శివ సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండలంలోని ముచ్కూర్ గ్రామంలో శివ సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించినట్టు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సాయికుమార్ యాదవ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హాస్పిటల్ ప్రారంభించి 4సంవత్సరాలు పూర్తి చేసుకుని విజయవంతంగా 5వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా ఇప్పటివరకు 19 ఉచిత క్యాంపులు నిర్వహించామని, 20 క్యాంప్ ముచ్కూర్ గ్రామంలో పెట్టడం జరిగిందన్నారు. ఉచిత క్యాంపుల వల్ల ప్రజలు వచ్చి వైద్యం చేయించుకుంటున్నారని తెలిపారు. ఉచిత క్యాంపులో సుమారు 150 మంది చిన్న పిల్లలకు, 250 మంది పెద్దలకు ఉచిత వైద్యం, పరీక్షలు చేసి మందులు అందజేశారన్నారు. మండలంలోని ప్రజలు వచ్చి మా ఊరుకు ఒక హెల్త్ క్యాంపు నిర్మించాలని కోరితే భీమ్‌గల్ మండలంలోని గ్రామాలలో మా శివ సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా హెల్త్ క్యాంపు నిర్వహిస్తామని తెలిపారు. ముచ్కూర్ గ్రామ పెద్ద పెద్దలు వీడీసీ సభ్యులు మాట్లాడుతూ.. భీమ్‌గల్ పట్టణంలో పెద్ద మనసుతో శివ సాయి హాస్పిటల్ వారు చేస్తున్న సేవను అందరూ ఉపయో గించుకున్నట్టు తెలిపారు. ఇలాంటి సమయంలో మంచి సేవలు అందిస్తున్న శివ సాయి యాజమాన్యానికి, డాక్టర్లకు అభినందించారు. గ్రామస్తులు, గ్రామ వీడీసీ కమిటీ సభ్యులు తనంతరం ఉచిత వైద్య అందించిన డాక్టర్లకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సూర్య నారాయణ, ఎండీ జనరల్ సర్జన్.డాక్టర్ శ్రీరామ్, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ప్రదీప్తి శ్రీ వైద్యనిపుణులు, డాక్టర్ అనిల్ కుమార్, క్రిటికల్ కేర్ జనరల్, హాస్పిటల్ స్టాప్, తదితరులు పాల్గొన్నారు.

'షాదీముబారక్' కోసం ఎదురు చూపులు



ఎట్టకేలకు కళ్యాణలక్ష్మి షాదిముబారక్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ ఎఫెక్ట్

- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-డిచ్‌పల్లి

గతనెల 14న నవతెలంగాణలో వచ్చిన కథనానికి ఎట్టకేలకు అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించారు. నిజామాబాద్ రూరల్‌లోని అన్ని మండలాలకు కళ్యాణలక్ష్మి షాదిముబారక్ చెక్కులను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. గత 14 నెలల నుండి లబ్దిదారులకు చెక్కులు అందక అప్పుల కుప్పగా మారి ఇబ్బందులు పడుతున్నారని నవతెలంగాణలో కథనం ప్రచురితమైంది. సోమవారం ఇందల్ వాయి, డిచ్‌పల్లి, సిరికొండ, డిచ్ పల్లి మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మి షాదిముబారక్ లబ్దిదారులకు చెక్కులను మండల కేంద్రంలోని ఎస్ఎల్ జీ ఫంక్షన్ హాల్‌లో అందజేయడం తో సంతోషం వ్యక్తం చేశారు.ప్రభుత్వం త్వరితగతిన చెక్కులు పంపిణీ చేస్తే అప్పులు పేరిగేవి కాదని వారన్నారు. జక్రాన్‌పల్లి మండలానికి 131, డిచ్‌పల్లి మండలానికి 89, ఇందల్‌వాయి మండలానికి 77, ధర్పల్లిమండలానికి 7, సిరికొండకు 30 పంపిణీచేశారు. నేడు నిజామాబాద్ రూరల్ మండలానికి 86, మోపాల్‌మండలానికి 66పంపిణీ చేయనున్నట్టు తెలిపారు.

అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు
రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలి

నవతెలంగాణ-బోధన్

అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు ప్రభుత్వం రిటైర్మెంట్ ప్రయోజనాలు తక్షణమే ఇవ్వాలని కోరుతూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సదర్భంగ సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత 30 , 40 సంవత్సరాలుగా ప్రజలకు సేవ చేస్తున్న అంగన్వాడి టీచర్లు, ఆయాలకు ఒక్క రూపాయి రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వకుండా విధులనుండి తొలగించిందని అన్నారు. అనేక పోరాటాలు చేసిన తర్వాత చర్చలు జరిపి టీచర్లకు రెండు లక్షలు, ఆయాకు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ కింద ఇస్తామని ప్రభుత్వం అంగీకారం తెలిపిందన్నారు. ఆరు నెలలు గడుస్తున్నా ఇప్పటికి ఒక్క రూపాయి ఇవ్వకపోవడంతో అంగన్వాడీ టీచర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తినడానికి తిండి లేక వైద్య ఖర్చుల నిమిత్తం డబ్బులు లేక అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ విధానం పట్ల వీరి జీవనం దుర్లభంగా ఉందని అన్నారు. ప్రజా పాలనగా చెప్పుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే రిటైర్మెంట్ అయిన అంగన్వాడీ టీచర్లకు ఇచ్చే బెనిఫిట్స్‌ను టీచర్ కు రెండు లక్షలు, ఆయాకు లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే జీతంలో సగం పెన్షన్‌ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల్ని పరిష్కరించకపోతే అఖిలపక్షాల ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్మికులతో కలెక్టర్ ఆఫీసులను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. వీరి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తులసి, బాలవ్వ ,దేవ్ బాయ్, సాయవ్వ, ఈశ్వరి బాయ్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు

ఉపాధ్యాయులే భావితరాలకు బలమైన పునాదులు

నవతెలంగాణ-ఆర్మూర్

ఉపాధ్యాయులే భావి తరాలకు బలమైన పునాదులు అని ఉన్నత విద్యా మండలి చైర్మన్, ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి అన్నారు. పట్టణంలోని శ్రీ భాషిత పాఠశాల కరస్పాండెంట్ సుందర్ సోమవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో తన తోటి న్యాయశాస్త్ర విద్యార్థి, ఆత్మీయ మిత్రుడు, ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డిని కలిసి, ఉన్నత విద్యా మండలి చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన సందర్భంగా అభినందనలు తెలిపారు. వారి విద్యార్థి దశను ఒకరికొకరు కాసేపు ముచ్చటించుకున్నారు. విద్యావ్యవస్థ లో వస్తున్న అపూర్వ మార్పులపై నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ - 2020 గురించి చర్చించుకున్నారు. విద్యతో పాటు విద్యార్థులకు ఆరోగ్య ప్రాముఖ్యతపై అవగాహన పెంచాల్సిన అవసరం చాలా ఉందని ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి సూచించారు. నూతన విద్యా విధానంకు అనుగుణంగా ఆల్ రౌండ్ డెవలప్మెంట్ పై నూతన విద్య ఒరవడులతో శ్రీ భాషిత పాఠశాల, విద్యార్థులకు ఎలా అందిస్తుందో కరస్పాండెంట్ సుందర్ వివరించారు. శ్రీ భాషిత పాఠశాలలో ఉపాధ్యాయులకు అవసరాలకు అనుకునంగా ప్రత్యేకమైన శిక్షణను అందించి, ఉపాధ్యాయులే భావి తరాలకు బలమైన పునాదులు నిర్మించే వారని గుర్తుచేస్తున్నామని తెలిపారు. అంతే కాకుండా రోబోటిక్స్ ల్యాబ్ ల ద్వారా నూతన టెక్నాలజీ పరంగా , సైన్స్ వంటి ప్రాజెక్టు వర్క్ వల్ల విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత బయటకు తీస్తున్నట్టు చెప్పారు. అలాగే విద్యార్థులకు మోటివేషన్ తరగతుల ద్వారా వారు అనుకున్న గమ్యం నిర్ణయించుకొనే సత్తా అది చేరుకునే సాధనాలు ఎలా సమకూర్చుకోవాలో అనేది కూడా పాఠశాలలో వివరించడం జరుగుతుందని వివరించారు. పాఠశాల ప్రణాళికలు, విద్యాభివృద్ధిలో శ్రీ భాషిత కృషిని ఉన్నత విద్యా మండలి చైర్మన్, ప్రొఫెసర్ బాలకిస్టారెడ్డి ప్రశంసించారు. అలాగే, శ్రీ భాషిత సామాజిక బాధ్యతల్లో తమవంతు కృషి చేయాలని తన స్నేహితుణ్ణి పురమాయించారు.



సమగ్ర కుటుంబ సర్వేపై శిక్షణ

నవతెలంగాణ-రెంజల్/ధరల్లి

మండలంలోని రైతు వేదికలో సోమవారం 23 మంది ఉపాధ్యాయులకు సమగ్ర కుటుంబ సర్వేపై శిక్షణ తరగతులను నిర్వహించినట్లు తహసిల్దార్ శ్రవణ్ కుమార్ తెలిపారు. గతంలో శిక్షణ పొందిన అంగన్వాడీలు, ఆశావర్కర్లను పని భారం పెరగడంతో వారిని తొలగించి వారి స్థానంలో ఉపాధ్యాయులకు సమగ్ర కుటుంబ సర్వేను అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రైమరీ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో హెచ్. శ్రీనివాస్, ఎంపీఓ రఫీ హైమద్, మాస్టర్ ట్రైనర్స్ టీ. సోమలింగం గౌడ్, కిషోర్ కుమార్, ఆనంద్, 23 మంది ప్రైమరీ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర్పల్లి: ఈనెల 6 నుండి ప్రారంభం కానున్న జనాభా లెక్కలను తప్పులు దొర్లకుండా సక్రమంగా నిర్వహించాలని మండలంలో సర్వే నిర్వహించే అధికారులతో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటాయించిన ప్రాంతంలోని ఇంటింటికి వెళ్లి పూర్తి సమాచారాన్ని తప్పులు లేకుండా చూసుకోవాలని అన్నారు. బాధ్యతగా సర్వేకు సన్నద్ధం కావాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్టీటీలు, ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్లు, మండల ట్రైనింగ్ అధికారులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ - బోధన్/జక్రాన్‌పల్లి/బాల్కొండ

తమ పెండింగ్ బిల్లులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని కోరుతూ సర్పంచుల సంఘం జేసీ ఇచ్చిన పిలుపు మేరకు మాజీ సర్పంచులు హైదరాబాద్‌లో చేపట్టిన మహాధర్నాకు బోధన్,సాలూర మండలాలకు చెందిన మాజీ సర్పంచులు తరలివెళ్లకుండా వారిని బోధన్ రూరల్ పోలీసులు ఆదివారం రాత్రి ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగ మాజీ సర్పంచులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తాజా మాజీ సర్పంచులపై అణిచివేత ధోరణిని ఆపాలని, తక్షణమే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీలలో పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని నిరసన తెలపడానికి వెళు న్న మాజీ సర్పంచ్ లను పోలీసులతో అణచివేయాలని చూడడం సరయిన పద్ధతి కాదని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం తక్షణమే పెండింగ్ బిల్లులు విడుదల చేసి, స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని తాజా మాజీ సర్పంచులు డిమాండ్ చేశారు. అరెస్టయిన వారిలో మాజీ సర్పంచులు నానాపటేల్, రావుబా గంగాధర్, సాయరెడ్డి, చింతం నాగయ్య, చీల గంగారాం, తారాచంద్ తదితరులు ఉన్నారు.

జక్రాన్‌పల్లి :మండలంలోని మాజీ సర్పంచులను, బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మాజీ సర్పంచులు వారికి రావలసిన పెండింగ్ బిల్లుల చలో హైదరాబాద్‌కు వెళ్తుండడండతో అదుపులోకి తీసుకున్నట్టు ఎస్ఐ తెలిపారు. మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నట్ట భోజన్న, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ లతా దేవరాజ్, పడకల్ మాజీ సర్పంచ్ పుప్పాల శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల రైతు బంధు అధ్యక్షుడు డి కొండ శ్రీనివాస్, మండల మాజీ కోఆప్షన్ నెంబర్ బుల్లెట్ అక్బర్ ఖాన్‌ను అదుపులోకి తీసుకున్నట్టు ఎస్ఐ తిరుపతి తెలిపారు.

బాల్కొండ :గత సర్పంచుల బిల్లుల బకాయిలు కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు హైదరాబాదులో తలపెట్టిన కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్తున్న మండలంలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లను ముందస్తుగా సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ప్రజావాణికి 64 ఫిర్యాదులు

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 64 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను ట్రైనీ కలెక్టర్‌తో పాటు మెప్మా పీ.డీ రాజేందర్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఏసీపీ కిరణ్ కుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సమస్యలను పరిష్కరించాలని ట్రైనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని ధర్పల్లి, సీతాయిపేట్ ,హొన్నజిపేట గ్రామాల్లో కొనసాగుతున్న సొసైటీ, ఐకెపి వరికోనుగోలు కేంద్రాలను సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలపై పరిశీలించారు. లారీలు, గన్ని బ్యాగుల సమస్యలు ఏమైనా ఉన్నాయా అని సెంటర్ల నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అలాట్మెంటు ఎన్నివచ్చాయని అడిగి తెలుసుకున్నారు . సన్నాలకు, దొడ్డు, వరి ధాన్యం ఎలా తూకాలు వేస్తున్నారని అడుగగా, సన్నాలకు గన్ని బ్యాగులను తిరగేసి ఎరుపు రంగు స్టాంపు వేసి సెంటర్ కోడ్ రాస్తున్నామని, దొడ్డు వరి బ్యాగుకు ఆకుపచ్చ సుతిలి వాడుతున్నారని నిర్వాహకులు తెలిపారు .ధర్పల్లి సొసైటీ పరిధిలో కొనసాగుతున్న కొనుగోలు కేంద్రం నుండి రెండు లారీలు పంపారని, రైస్ మిల్లర్లతో ఇబ్బందులు లేవని తెలిపారు. నేటికీ గన్ని బ్యాగులు అయిపోతాయని రేపటికి బ్యాగులు అవసరం ఉందని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీతాయిపేట్ ఐకెపి సెంటర్ నిర్వాహకులు తమకు సన్నాలతో పాటు, దొడ్డు వరి కొనుగోలు చేసేందుకు అనుమతి కావాలని కోరారు. ఆయన వెంట డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాయ గౌడ్, ఎంపిడిఓ బాలకృష్ణ, ఐకెపి ఏపిఎం సునీత, నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రైతులు వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలు మౌలిక వసతులు కల్పించాలని తెలంగాణ ప్రగతిశీల హమాలి మిల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు శివకుమార్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గల శ్రద్ధానంద్ గంజ్‌లోని కూరగాయల మార్కెట్ ను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా కూరగాయల మార్కెట్లో కార్మికులు, రైతులు వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, మౌలిక వసతులైన బాతురూముల గురించి, హమాలీ కార్మికులకు విశ్రాంతి భవన ఏర్పాటు గురించి, బయట నుండి ప్రైవేట్ వెహికల్స్ రావడం వల్ల ఏర్పడుతున్న ట్రాఫిక్ ఇబ్బంది గురించి, హమాలి కార్మికులకు కార్డులు, దోమల నియంత్రణకై చర్యల గురించి, హమాలీ కార్మికులకు డ్రస్సు ఇవ్వాలని, లలిత మహల్ టాకీస్ నుండి అర్సపల్లి వైపుగా నిజాం కాలనీ వరకు మెయిన్ రోడ్‌పై విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌కి కూరగాయల హమాలీ వర్కర్స్ యూనియన్, నైట్ వాచ్మెన్ వర్కర్స్ యూనియన్, ముల్లె హమాలీ సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. విజ్ఞాపన పత్రాన్ని తీసుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో కూరగాయల హమాలి వర్కర్స్ యూనియన్, నైట్ వాచ్మెన్ వర్కర్స్ యూనియన్, ముల్లె కార్మిక సంఘం నాయకులు మోహన్, రాజు, పీరయ్య, మల్లేష్, గంగాధర్, వకీల్, అన్వర్, రమేష్, సాయిలు, ఇర్ఫాన్, కిషోర్, ఫెరోజ్, పవన్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి వాలీబాల్ ఛాంపియన్ షిప్‌కు మగ్గిడి విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని మగ్గిడి ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి వాలీబాల్ ఛాంపియన్షిప్‌కు ఎంపికైనట్టు పాఠశాల పిడి మధు సోమవారం తెలిపారు. గత నెల 28-30 వరకు గోదావరిఖనిలో జరిగిన రాష్ట్రస్థాయి టోర్నమెంటులో మగ్గిడి పాఠశాల విద్యార్థినిలు హిమతేజా 10వ, శ్రీనిధి 9వ తరగతి అత్యున్నత ప్రదర్శన కనబరిచి జాతీయస్థాయికి సెలెక్ట్ అయ్యారని తెలిపారు. వీరు ఈనెల 6వ తేదీ నుండి10 వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని బరేలి నగరంలో జరిగే ఎస్‌జిఎఫ్ అండర్-17 జాతీయస్థాయి వాలీబాల్ ఛాంపియన్షిప్‌లో పాల్గొంటారని తెలిపారు. వీరి ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయురాలు హరిత, వీడిసి సభ్యులు మాజీ సర్పంచ్ నర్సయ్య , ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



ఎంపికైన విద్యార్థులు

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

- తహసిల్దార్ వెంకట్‌రావు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రభుత్వం నుండి వచ్చే రేషన్ సరుకులు బియ్యాన్ని ప్రజలకు సమయా నుసారం అందజేస్తూ ఇబ్బందులు కలగకుండా చూడాలని తాహసిల్దార్ వెంకట్రావు అన్నారు. సోమవారం ఇందల్ వాయి మండల కేంద్రంలోని గంగారాం తండాలో నూతనంగా ఎంపికైన రేషన్ డీలర్ బొక్క దీప ఏర్పాటు చేసిన రేషన్ దుకాణాన్ని తాహసిల్దార్ వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ కొన్నేళ్లుగా గ్రామంలో ఉన్న దుకాణాన్ని ఇన్‌చార్జిగా ఇతర గ్రామానికి చెందిన డీలర్ బియ్యం పంపిణీ చేసేవారని దీంతో ప్రజలకు అనేక రకాల ఇబ్బందులు కలిగేవని, ఇక ఇబ్బందులు దూరమయ్యాయని వివరించారు. సమయానుసారం షాప్ ను తీసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బియ్యాన్ని సరఫరా చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చింతల కిషన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, బీడీసీ చైర్మన్ ధర్పల్లి ప్రభాకర్, మాజీ ఎంపిటిసి చింతల దాస్, గోపు గోపాల్ సాయిబాబా, ఆసది సాయిలు, డైరెక్టర్ బొక్క గంగాధర్, పీఎన్ గంగాధర్, సతీష్, భరడ్ కిషోర్ తో పాటు విడిసి సభ్యులు పాల్గొన్నారు.



రేషన్ దుకాణాన్ని ప్రారంభించిన తహసీల్దార్

ఉపాధి పనులపై గ్రామసభ

నవతెలంగాణ మోపాల్

ఉపాధి హామీ ప్లానింగ్ ప్రాసెస్ గ్రామ సభను సోమవారం మండల కేంద్రంలో నిర్వహించారు. మండల ఉపాధి హామీ ఏపీవో సునీత, టెక్నికల్ అసిస్టెంట్ సరిత పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ 2025-2026 సంవత్సరానికి ఈతవనాలు, పర్కులేషన్ పాండ్స్, హార్టికల్చర్, ఇంకుడు గుంతలు, మొక్కలు నాటడం మొదలైన పనులు చేపట్టాలని వారు తెలిపారు. ఈ సభ లో గ్రామ పంచాయతీ కార్యదర్శి మధు సుధన్ రెడ్డి, సునీత, టెక్నికల్ అసిస్టెంట్ సరిత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నిర్మల్ జిల్లా 'సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్'గా మండల వాసి



నియామకపత్రం అందుకుంటున్న పాసాపు చిన్నారెడ్డి

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ మండలం వెంచిర్యాల్ గ్రామానికి చెందిన పాసాపు చిన్నారెడ్డి 'సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్' నిర్మల్ జిల్లా అధ్యక్షులుగా నియామకం అయ్యారు. సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ చేతుల మీదుగా నియామక పత్రంను అందుకున్నట్టు తెలిపారు. ఆయన నియామకం పట్ల గ్రామస్తులు, పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో సౌత్ ఇండియా చైర్మన్ డాక్టర్ గంపహనుమ గౌడ్, నేషనల్ జనరల్ సెక్రెటరీ మామిడాల మనోహర్, స్టేట్ చైర్మన్ నర్సింగ్ రావు, నిజామాబాద్ డిస్ట్రిక్ట్ డైరెక్టర్ డాక్టర్ శామంత్ రెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ చైర్మన్ నరేష్ గౌడ్, ఎస్జెడబ్ల్యూహెచ్ ఆర్సి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.